PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 146 | విజయవాడ, మంగళవారం 27 డిసెంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 27 December 2022 | Rs

జాతీయ మహిళల బాక్సింగ్ ఛాంప్ నిఖత్

- ఫైనల్లో అనామికపై 4-1తో విజయం

● లోపలి పేజీలో.. ●



నేపాల్ ప్రధానమంత్రిగా ప్రచండతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న అధ్యక్షురాలు భండారి

● లోపలి పేజీలో.. ●

కెజిహెచ్‌కు తీసుకొచ్చిన మృతదేహాలు

'ఫార్మా'లో ఘోరం

అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు దుర్మరణం

మరొకరి పరిస్థితి ఆందోళనకరం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ, పరవాడ, అనకాపల్లి జిల్లా

అనకాపల్లి జిల్లా పరవాడలోగల రామ్‌కీ ఫార్మా సిటీలోని లారస్ లేబ్ యూనిట్-3లో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరొక కార్మికుని పరిస్థితి విషమంగా ఉంది. తోటి కార్మికుల కథనం ప్రకారం... కంపెనీలో ఉత్పత్తిలేని ఎస్ ఫంక్షనింగ్ బ్లాక్‌ను శుభ్రం చేస్తుండగా రియాక్టర్ కింద రబ్బర్‌కు మంటలు వ్యాపించాయి.

ఆ సమయంలో అక్కడ పదిమంది కార్మికులు పనిచేస్తున్నారు. వారిలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని గాజువాకలోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలో ముగ్గురు, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. మృతుల్లో పర్మినెంట్ కార్మికులు బి.రాంబాబు (32) (ఖమ్మం), టి.రాజేష్‌బాబు (36) (గుంటూరు), కాంట్రాక్టు కార్మికుడుగా పనిచేస్తున్న అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలానికి చెందిన ఆర్.రామకృష్ణ, చోడవరం మండలానికి చెందిన మజ్జి వెంకటరావు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాకు చెందిన వై.సతీష్ చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితిపై మంగళవారం ఉదయానికిగానీ స్పష్టత ఇవ్వలేమని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించామని, ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అనకాపల్లి ఆర్‌డిఒ చిన్నికృష్ణ తెలిపారు.

మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి : సిఐటియు

మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి చొప్పున ఫార్మాలో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తీవ్రంగా గాయపడిన కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారితోపాటు ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

ఫేసియల్ హాజరు తప్పనిసరి

- జనవరి ఒకటి నుండి అమలు
- జిఓ జారీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉద్యోగులందరికీ ఫేసియల్ అటెండెన్స్‌ను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం 159వ నెంబర్ జిఓను జారీ చేసింది. రాష్ట్ర సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, జిల్లాల కలెక్టరేట్లు, అన్ని ప్రాంతీయ, డివిజనల్, జిల్లా, స్థానిక సంస్థలు, మండల కార్యాలయాలు, గ్రామ స్థాయి కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లోనిసిబ్బందితో పాటు వివిధ స్థాయిల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఇకనుండి తప్పనిసరిగా ఫేసియల్ పద్ధతిలోనే హాజరు నమోదు చేయాలని ఈ ఉత్తర్వులలో పేర్కొంది.

జనవరి ఒకటవ తేది నుండి రాష్ట్ర సచివాలయం, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని., 16వ తేది నుండి దిగువ స్థాయి కార్యాలయాల్లోనూ అమలు చేయాలని పేర్కొంది. ఇటీవల సెక్రటరియేట్‌లో ఉద్యోగుల హాజరు, పనితీరును పరిశీలించేందుకు సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి పలు బ్లాక్‌ల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పలు సెక్షన్లలో ఉద్యోగులు అటెండెన్స్‌కు తగ్గట్టుగా లేని విషయాన్ని గమనించారు. ఈనేపథ్యంలో హెచ్‌ఓడిల్లో ఇప్పటి వరకు బయోమెట్రిక్ అమల్లో ఉన్నప్పటికీ తాజాగా ఫేసియల్ రికగ్నేషన్‌ను తెరమీదకు తెచ్చినట్లు సమాచారం.

రాష్ట్రాలపై బిజెపి

కుట్రపూరిత దాడి

ఫెడరలిజంతోనే వైవిధ్యభరిత దేశానికి మనుగడ

- కాపాడుకునేందుకు ప్రజాస్వామ్యవాదులు కదలాలి
- ఎంబి స్మారకోపన్యాసంలో కేరళ మంత్రి రాజేష్

ఎంబి స్మారకోపన్యాసం చేస్తున్న కేరళ స్థానిక సంస్థలు, ఎక్సైజ్ శాఖ మంత్రి ఎంబి రాజేష్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

మోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగానే రాష్ట్రాల హక్కులపై దాడి చేసి సమాఖ్య వ్యవస్థను ధ్వంసం చేస్తోందని కేరళ రాష్ట్ర స్థానిక స్వపరిపాలన, ఆబ్కారీ శాఖల మంత్రి ఎంబి రాజేష్ చెప్పారు. ఫెడరల్ వ్యవస్థతోనే ఎన్నో మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు కలిగిన వైవిధ్య భరిత భారత దేశానికి మనుగడని నొక్కివక్కాణించారు. రాజ్యాంగం ప్రబోధించిన సమాఖ్య వ్యవస్థ పరిరక్షణకు ప్రజాతంత్రవాదులు కదలాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధులు, మార్క్సిస్టు సిద్ధాంతకర్త మాకినేని బసవపున్నయ్య 108వ జయంతిని పురస్కరించుకొని ఇక్కడి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) సోమవారం 'రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి' అనే అంశంపై స్మారకోపన్యాసం ఏర్పాటు చేసింది. సభకు ఎంబివికె ట్రస్ట్ ఛైర్మన్ పి మధు అధ్యక్షత వహించారు. మంత్రి రాజేష్ ప్రసంగిస్తూ మోడీ ప్రభుత్వం సైద్ధాంతికంగానే రాష్ట్రాల హక్కులను కబ్జా చేసి, వాటి అధికారాల్లోకి చొరబడి, సమాఖ్య వ్యవస్థను ధ్వంసం చేస్తోందన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... కేంద్రంలో నడుస్తున్నది ఆర్‌ఎస్‌ఎస్ మార్గదర్శకత్వంలోని హిందుత్వ, మనువాద, కార్పొరేట్ కూటమి ప్రభుత్వం. ఆర్‌ఎస్‌ఎస్ గురూజీలైన గోల్వాల్కర్ వంటి వారికి మన దేశం సమాఖ్యగా ఉండటం ఇష్టం లేదు. బలమైన కేంద్రం, బలహీనమైన రాష్ట్రాలు వారి సిద్ధాంతం. ఆ మార్గంలోనే మోడీ సర్కారు రాష్ట్రాలపై సంస్థాగతంగా, వ్యూహాత్మకంగా దాడి చేస్తోంది. ఈ దాడి ప్రమాదవశాత్తు జరుగుతున్నది కాదని అందరూ గ్రహించాలి.

బలవంతపు పెత్తనం

రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్రాలపై కేంద్రం రాజకీయంగా, శాసనపరంగా, ఆర్థికంగా బలవంతపు పెత్తనం చెలాయిస్తోందని రాజేష్ వివరించారు. బిజెపియేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలపై గవర్నర్ల ద్వారా రాజకీయ పెత్తనం చెలాయిస్తోంది. ఆయా ప్రభుత్వాలను అస్థిరపాల్జేసేందుకు, ఇబ్బంది పెట్టేందుకు ఇటీవలి కాలంలో మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, కేరళలో గవర్నర్లు ఏం చేస్తున్నారో చూస్తున్నాం. చివరికి ఎన్నికైన అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను సైతం పెండింగ్‌లో పెడుతున్నారు. యూనివర్శిటీలలో నియామకాలపైనా అజమాయిషీ కోరుతున్నారు. కేరళ గవర్నర్ రాష్ట్ర ఆర్థిక మంత్రి బాలగోపాల్‌ను డిస్మిస్ చేయమన్నారు. గవర్నర్ ఆఫీస్‌ను కేంద్రం తన రాజకీయ లక్ష్యాలకు సాధనంగా దుర్వినియోగం చేస్తోంది. కొన్ని ప్రాంతీయ పార్టీలు బిజెపితో స్నేహం చేయడం వలన తమకేం కాదనుకుంటున్నాయి. పంజాబ్‌లో అకాలీదళ్, మహారాష్ట్రలో శివసేన ఏమయ్యాయో తెలుసుకోవాలి. మూడు నల్ల వ్యవసాయ

మిగతా 2లో

ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు

- సిబిఐకు బదిలీ
- తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

● లోపలి పేజీలో.. ●

నేడు 2.79లక్షల మంది ఖాతాల్లో నగదు జమ

● లోపలి పేజీలో.. ●

మార్చి 15 నుంచి ఇంటర్ పరీక్షలు

- ఏప్రిల్ 15 నుంచి ప్రాక్టికల్స్

● లోపలి పేజీలో.. ●

సిద్ధం కండి

- కరోనా హెచ్చరికల నేపథ్యంలో సిఎం జగన్ ఆదేశం
- పరీక్షలు తప్పనిసరి
- విలేజి క్లీనిక్‌లు కేంద్రంగా చికిత్సలు
- వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీల భర్తీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మరోసారి కరోనా వ్యాపించనుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖపై ఆదివారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, శాఖా పరమైన అన్ని చర్యలను సాధ్యమైనంత త్వరగా తీసుకోవాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో డాక్టర్లు, సిబ్బంది భర్తీ, నియామక ప్రక్రియ జనవరి 26 నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే సిబ్బందికి అవసరమైన వసతికూడా కల్పించడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విలేజ్ క్లినిక్స్ మొదలుకుని సిహెచ్‌సిలతో సహా బోధనాసుపత్రుల వరకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం అందుబాటులో ఉండాలని చెప్పారు. కోవిడ్ చికిత్స, నివారణ చర్యల్లో విలేజ్ క్లినిక్‌లు కేంద్రంగా ఉండాలన్నారు. టెస్టింగ్,మెడికేషన్ విలేజ్‌క్లినిక్ కేంద్రంగా జరగాలన్నారు. పిహెచ్‌సిల పర్యవేక్షణలో విలేజ్ క్లినిక్‌లు పనిచేయాలని, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు అందరూ విలేజ్ క్లినిక్‌లలో అందుబాటులో ఉండాలని చెప్పారు. అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించాలన్నారు. మాస్కులు ధరించడంతో పాటు కోవిడ్ నివారణ చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను ముందుగా సిద్ధం చేసుకోవాలని, ఆ తరువాత ప్రైవేటు ఆసుపత్రుల్లో సౌకర్యాలపైనా తనిఖీలు చేపట్టాలన్నారు. మాస్కులు, పిపిఇకిట్లు, టెస్టింగ్ కెపాసిటిపై మరోసారి సమీక్షించుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటికృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జిఎస్ నవీన్‌కుమార్, ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె.నివాస్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సిఇఒ ఎంఎన్ హరీంధర్ ప్రసాద్, ఎపిఎంఎస్ఐడిసి విసి డి.మురళీధర్‌రెడ్డి హాజరయ్యారు.

వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సిఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్ష

ప్రసాద్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

'శ్రీశైలం'లో రాష్ట్రపతి

- 'ప్రసాద్ ప్రాజెక్టు' ప్రారంభం

ప్రజాశక్తి- శ్రీశైలం/శ్రీశైలం ప్రాజెక్టు

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం శ్రీశైలం వచ్చారు. నంది సర్కిల్ సమీపంలోని టూరిజం ఫెసిలిటేషన్ సెంటర్లో రూ.43.08 కోట్లతో నిర్మించిన ప్రసాద్ ప్రాజెక్టును ప్రారంభించారు. తొలుత ఆమె శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. రాష్ట్రపతికి శేష వస్త్రాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాల జ్ఞాపికను దేవాదాయ శాఖ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, దేవస్థానం ఇఒ లవన్న అందజేశారు. ప్రారంభోత్సవ అనంతరం శ్రీశైల క్షేత్రంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని రాష్ట్రపతి సందర్శించారు. ఆమెకు అక్కడ చెంచు నృత్యంతో గిరిజన విద్యార్థులు స్వాగతం పలికారు. అనంతరం చెంచు మహిళలతో రాష్ట్రపతి ముఖాముఖి మాట్లాడారు. వారి స్థితిగతులు, జీవనోపాధిపై అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రత్యేక హెలికాప్టర్‌లో సుండిపెంటలోని హెలిపాడ్‌కు చేరుకున్న రాష్ట్రపతికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా తదితరులు స్వాగతం పలికారు. రాష్ట్రపతి వెంట తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఉన్నారు. శ్రీశైలం సందర్శన అనంతరం వేసవి విడిది నిమిత్తం హైదరాబాద్‌కు రాష్ట్రపతి వెళ్లారు.

స్మార్ట్ మీటర్లపై నివేదిక బహిర్గతం చేయాలి

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రీకాకుళం జిల్లాలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టిన పైలట్ ప్రాజెక్టుపై ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ ఇచ్చిన నివేదిక బహిర్గతం చేసి, స్మార్ట్ మీటర్లు ఆపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టారని తెలిపారు. దీనివల్ల 30శాతం విద్యుత్ ఆదా అయిందని ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తోందని పేర్కొన్నారు. మీటర్లు పెట్టినందువల్ల విద్యుత్ నాణ్యత పెరిగిందని ఎలాంటి శాస్త్రీయ ప్రాతిపదికలు లేకుండానే మంత్రులు ప్రకటనలు చేస్తున్నారని వివరించారు. ఈ వాదనల ప్రాతిపదిక మీదే రాష్ట్రమంతటా మీటర్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వ ప్రకటనలపై నిపుణులు అనేక అనుమానాలు వ్యక్తం చేశారని వివరించారు. ఈ పైలట్ ప్రాజెక్టుపై ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశోధన సంస్థ అయిన ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ (పిఇజి) అధ్యయనం చేసి నివేదికను సమర్పించిందని తెలిపారు. పైలట్ ప్రాజెక్టులోని లోపాలను తెలుపుతూ వాస్తవాల ఆధారంగా నివేదిక ఇచ్చినట్లు వార్తలొచ్చాయని పేర్కొన్నారు. దీనితో విద్యుత్ ఆదాపై ప్రభుత్వ లెక్కల్లోని డొల్లతనం బయటపడిందని తెలిపారు. దీనిపై ఇంధనశాఖ అధికారులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పంపిణీ సంస్థలకు లేఖలు రాశారు. కాబట్టి ప్రభుత్వం పిఇజి నివేదికను, ఇంధనశాఖ లేఖలను బహిర్గతం చేసి తమ చిత్తశుద్ధిని రుజువు చేసుకొని, వాస్తవాలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడానికి టెండర్లు పిలిచారని, ఇందులో పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకుంటుందని వార్తలు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తుబిస్తుగా ఉందని, విద్యుత్ చార్జీల పెంపుతో సహా ప్రజలపై అనేక భారాలు మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ స్థితిలో అవసరం లేని మీటర్లకోసం ఇంత ధనం వెచ్చించడం దుర్వినియోగం చేయడమే అవుతుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వ ఆదేశాలకు లోబడి రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడాన్ని రైతాంగం వ్యతిరేకిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టడానికే ఈ మీటర్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కాబట్టి ప్రభుత్వం మీటర్లు బిగించే ప్రక్రియను నిలిపివేసి టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని డిమాండ్ చేశారు.

టీచర్ల బదిలీల తుది జాబితాను వెల్లడించొద్దు

- హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

టీచర్ల బదిలీలకు సంబంధించిన తుది జాబితాను తాము ఆదేశాలు జారీ చేసే వరకూ వెల్లడించరాదని పాఠశాల విద్యాశాఖను హైకోర్టు ఆదేశించింది. ప్రాథమిక సీనియారిటీ జాబితాపై టీచర్ల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునే విషయానికే పరిమితం కావాలని జస్టిస్ జి.రామకష్ణ ప్రసాద్ సోమవారం ఆదేశించారు. కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. విచారణను జనవరి 4కి వాయిదా వేసింది.

టీచర్ల బదిలీలకు ఆ శాఖ జారీ చేసిన జీవో 187 సజావుగా లేదని, బదిలీలకు ఎంపిక చేసిన గైడ్‌లైన్స్ సక్రమంగా లేవని తెలిపింది. 70 శాతం అంగవైకల్యం ఉండాలన్న నిబంధన ఎంత మాత్రం సరికాదని పేర్కొంది, బదిలీ చేశాక ఐదేళ్లపాటు ఒకేచోట ఉంచేందుకు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించింది. 2020లో బదిలీ అయిన టీచర్లకు మాత్రమే అదనపు పాయింట్లు కేటాయింపు, ప్రయోజనాల కల్పన నిర్ణయం సరికాదని తెలిపింది.

హక్కుల పరిరక్షణకు

విశాల ఐక్య పోరాటాలు

- రైతాంగ పోరాట స్ఫూర్తితో దేశ వ్యాప్త ఉద్యమం
- బహిరంగ సభలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అఖిల భారత అధ్యక్షులు కాంతి గంగూలీ
- ఎన్‌పిఆర్‌డి అఖిల భారత మహాసభ ప్రారంభం

ఎన్‌పిఆర్‌డి బహిరంగ సభలో అభివాదం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

వికలాంగుల హక్కుల పరిరక్షణకు రైతాంగ పోరాట స్ఫూర్తితో విశాల ఐక్య ఉద్యమాలు అనివార్యమని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) అఖిల భారత అధ్యక్షులు కాంతి గంగూలీ అన్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఎన్‌పిఆర్‌డి అఖిల భారత మహాసభలో భాగంగా తొలిరోజు సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఎన్‌పిఆర్‌డి తెలంగాణ అధ్యక్షులు కె.వెంకట్ అధ్యక్షత వహించిన ఈ సభలో కాంతి గంగూలీ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన గడ్డపై ఎన్‌పిఆర్‌డి మహాసభ జరగడమంటే పోరాట వారసత్వాన్ని కొనసాగించడమేనని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల వికలాంగుల సంక్షేమం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిపాటి పింఛను ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. వికలాంగుల హక్కుల సంరక్షణకు ప్రస్తుతమున్న చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో

మిగతా 5లో

నేడు 2.79లక్షల మంది ఖాతాల్లో నగదు జమ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం నగదు జమచేయనున్నారు. 2,79,065 మందికి రూ.590.91 కోట్లు విడుదల చేయనున్నారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సిఎం బటన్‌నొక్కి వారి ఖాతాల్లో జమచేస్తారు. దీంతోపాటు జూన్ 2022 నుంచి నవంబర్ 2022 వరకు అర్హులైన వారికి పెన్షన్, బియ్యం, ఆరోగ్యశ్రీ కార్డులు, ఇళ్ల పట్టాలకు సంబంధించిన వెరిఫికేషన్ ప్రస్తుతం జరుగుతోందని రాష్ట్రప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నెల 30వ తేదిన తుది జాబితా ప్రచురించి జనవరి 1 నుంచి 2023న పెంచిన పెన్షన్‌తోపాటు అన్ని కార్డులు, ఇళ్ల పట్టాల పంపిణీ గ్రామ, వార్డు సచివాలయాల వలంటీర్లు ఇంటికే వచ్చి అందిస్తారని వెల్లడించింది.

అపార్టుమెంట్‌పై నుంచి దూకి వైద్య విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆరిలోవ, విశాఖ

మార్కులు తక్కువచ్చాయని మనస్తాపంతో అపార్టుమెంట్‌పై నుంచి దూకి వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం విశాఖ నగరంలోని ఎండాడలో చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి ఆరిలోవ పోలీసుల కథనం ప్రకారం... సీతమ్మధార ప్రాంతంలో నివసిస్తున్న నేవెల్ ఎస్‌బిసిలో గల ఎల్ అండ్ టిలో మేనేజర్‌గా పనిచేస్తున్న కిరణ్‌కుమార్, రాధిక దంపతుల కుమారుడు గోగినేని గిరితేజ (20) గీతం మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కుమార్తె గీతం ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతుంది. గిరితేజకు మొదటి ఏడాది సెమిస్టర్‌లో తక్కువ మార్కులు వచ్చాయి. దీంతో గిరితేజ మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం ఉదయం సీతమ్మధారలోని ఇంటి నుంచి గిరితేజ, అతని చెల్లెలు ఇద్దరూ కలిసి ఆటోలో కాలేజీకి బయలు దేరి వెళ్లారు. చెల్లెలు ఇంజినీరింగు కాలేజీ వద్ద దిగాక గిరితేజ తను చదువుతున్న కాలేజీకి అని వెళ్లిపోయాడు. ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో ఎండాడలోగల వైశాఖ స్కైలైన్ అపార్టుమెంట్ బి-4 బ్లాక్ పైనుంచి కిందకు దూకేశాడు. తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. ఆరిలోవ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. ఆరిలోవ ఇన్‌ఛార్జి సిఐ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ఎస్‌ఐ అనీల్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. గిరితేజ 10 గంటలకు కాలేజీలో పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. కాలేజీకి వెళ్లాల్సిన గిరితేజ ఎండాడలోని అపార్టుమెంట్‌కు ఎందుకు వెళ్లాడు? అక్కడ ఏమి జరిగింది? అపార్టుమెంట్ పైనుంచి ఎందుకు దూకాడు అనే కోణంలో పోలీసులు దర్యాప్తుచేపట్టారు.

మార్చి 15 నుంచి ఇంటర్ పరీక్షలు

ఏప్రిల్ 15 నుంచి ప్రాక్టికల్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్షలు పబ్లిక్ పరీక్షలు 2023 మార్చి 15 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల టైం టేబుల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరిబాబు సోమవారం ఒక ప్రకటన ద్వారా విడుదల చేశారు. ప్రతిఏటా ప్రాక్టికల్ పరీక్షలను పబ్లిక్ పరీక్షల కంటే ముందుగా ఇంటర్ బోర్డు నిర్వహించేది. ఈ సారి మాత్రం పబ్లిక్ పరీక్షల తరువాత నిర్వహించనుంది. ప్రాక్టికల్స్ పరీక్షలు ఏప్రిల్ 15 నుంచి 25వ తేదీ వరకు, రెండో విడత ఏప్రిల్ 30నుంచి మే 10 వరకు జరుగనున్నాయి. ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు , మధ్యాహ్నం 2నుంచి 5గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగనున్నాయి. జనరల్ కోర్సు విద్యార్థులకు రోజుకు రెండు సెషన్స్‌లో జరగనున్నాయి. పబ్లిక్ పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మార్చి 16 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. వొకేషనల్ విద్యార్థులకు కూడా ఈ టైం టేబుల్ ప్రకారమే జరుగుతాయి. ఈ టైం టేబుల్ విడిగా విడుదల కానుంది. నైతిక, మానవ విలువల పరీక్షను ఫిబ్రవరి 22న, పర్యావరణ విద్య పరీక్ష ఫిబ్రవరి 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనుంది.

హెటెరో కోవిడ్ మందుకు డబ్ల్యుహెచ్‌ఓ సిఫార్సు

హైదరాబాద్ : హెటెరో సంస్థ అభివృద్ధి చేసిన కోవిడ్ ఔషధం నిర్మాకామ్ జనరిక్ వెర్షన్‌కు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) సిఫార్సు (ప్రిక్వాలిఫికేషన్ ఆఫ్ మెడిసిన్స్ ప్రోగ్రామ్) లభించింది. నిర్మాట్రెల్విర్ 150 ఎంజి (రెండు ట్యాబెట్లు), రిటోనావిర్ 100 ఎంజి (ఒక ట్యాబ్లెట్) కలిపి నిర్మాకామ్ పేరుతో రూపొందించిన కాంబో ప్యాక్‌ను డబ్ల్యుహెచ్‌ఓ సిఫార్సు చేసినట్లు హెటెరో సంస్థ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆసుపత్రిలో చేరే ప్రమాదం ఎక్కువగా ఉన్న కోవిడ్-19 రోగులకు, అంటే వ్యాక్సినేషన్ పొందని, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న కోవిడ్ రోగులకు నిర్మాట్రెల్విర్ - రిటోనావిర్‌ను ఇవ్వవచ్చునని డబ్ల్యూహెచ్‌ఒ సిఫార్సు చేసినట్లు పేర్కొంది. కోవిడ్ నిర్ధారణ అయిన తరువాత వీలైనంత త్వరగా లేదా కోవిడ్ వ్యాధి లక్షణాలు కనిపించిన ఐదు రోజుల్లోపు ప్రిస్క్రిప్షన్ ప్రకారమే ఈ మందును వాడాలని హెటెరో తెలిపింది. ఈ ఔషధాన్ని తయారు చేయడానికి, మార్కెట్ చేయడానికి డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) ఇప్పటికే అత్యవసర వినియోగ అనుమతి ఇచ్చింది. దేశంలోని అన్ని హెటెరో ప్లాంట్లలోనూ ఈ నిర్మాకామ్ తయారువుతోంది.

సచివాలయాల్లో ఖాళీలు భర్తీ

- భూ హక్కు పత్రాల లబ్ధిదారులకు లేఖలు
- సమీక్షలో సిఎం ఆదేశం

భూ సర్వేకు ఉపయోగించే డ్రోన్ ను పరిశీలిస్తున్న సిఎం వైయస్ జగన్, చిత్రంలో కార్యదర్శి సిద్ధార్థ జైన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న ఖాళీలను తక్షణం భర్తీ చేసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూరక్ష పథకంపై క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయాల్లో సిబ్బంది కొరత లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా ఖాళీలు ఏర్పడితే వెంటనే భర్తీ చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే కార్యక్రమం సిబ్బంది కొరత కారణంగా ఎటువంటి పరిస్థితుల్లోనూ వెనుకబాటు పడకూడదన్నారు. నిషేధిత భూముల జాబితా (22ఎ)కింద ఏళ్ల తరబడి పెండింగ్‌లో సమస్యలు పరిష్కారమై హక్కు పత్రాలు పొందిన ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా లేఖలు రాయాలని చెప్పారు. తొలివిడతలో సర్వే పూర్తయిన 2వేల గ్రామాలకు సంబంధించి భూ హక్కు పత్రాలు అందించే కార్యక్రమం జనవరి నాటికి పూర్తి కావాలని చెప్పారు. దీనికోసం సర్వే రాళ్ల ఉత్పత్తిని వేగం చేయాలన్నారు. భూగర్భగనులశాఖ అధికారులు సర్వే రాళ్ల ఉత్పత్తి పెరిగేలా అదనపు ఏర్పాట్లు చేసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. అధికారులు మాట్లాడుతూ 2023 జులై నాటికి పట్టణ ప్రాంతాల్లో సమగ్ర సర్వే హక్కు పత్రాల పంపిణీ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. 123 కార్పొరేషన్లు, మునిసిపాలిటీల పరిధిలో 1,16,685 ప్రభుత్వ, పోరంబోకు ల్యాండ్ పార్శిల్స్‌కు సంబంధించి 3,37,702 ఎకరాల భూమిని గుర్తించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, సిఎం ముఖ్య సలహాదారు అజయ్‌కల్లాం, సిసిఎల్‌ఎ సాయిప్రసాద్, పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, సిసిఎల్‌ఎ కార్యదర్శి ఎఎండి ఇంతియాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, మైనింగ్ శాఖ డైరెక్టర్ విజి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కాసర్ల కమలమ్మ కన్నుమూత

నివాళులర్పించిన సిపిఎం నాయకులు

ప్రభుత్వ మెడికల్ కాలేజీకి భౌతికకాయం అప్పగింత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కమలమ్మ (ఫైల్ ఫోటో)

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, సిపిఎం సీనియర్ నాయకులు కాసర్ల కమలమ్మ (95) కన్నుమూశారు. నల్లగొండ పట్టణంలోని బాదేగూడెంలో వయోభారంతో ఆమె ఆదివారం రాత్రి మరణించారు. సిపిఎం నేతలు సోమవారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిజాం సైన్యాలకు, రజాకార్లకు ఆ తర్వాత నెహ్రూ సైన్యాలకు, నిర్బంధాలకు వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం లక్షలాది మంది సాయుధ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. అమోఘమైన విజయాన్ని సాధించిన ఆ పోరాటంలో కమలమ్మ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు.

ఆమె మరణం పార్టీకి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి ఉన్నారు. కమలమ్మ భౌతికకాయాన్ని సోమవారం ఆమె కుటుంబ సభ్యులు, కుమారుడు కాసర్ల గౌతంరెడ్డి, ఐఎంఎ జాతీయ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పుల్లారావు ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మెడికల్ కాలేజీకి అప్పగించారు.

సెమినార్‌లో మాట్లాడుతున్న నర్సింగరావు

అసంఘటితరంగ కార్మికులను పట్టించుకోని ప్రభుత్వాలు

సెమినార్‌లో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అసంఘటిత రంగ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ సందర్భంగా తాడేపల్లిగూడెంలోని సుందరయ్య భవన్‌లో 'అసంఘటితరంగ కార్మికులు-ప్రభుత్వ విధానాలు' అనే అంశంపై సోమవారం జవ్వాది శ్రీను అధ్యక్షతన సెమినార్ జరిగింది. ముఖ్యవక్తగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 38 కోట్ల మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సదుపాయాలూ కల్పించడం లేదన్నారు. ఇఎస్‌ఐ, పిఎఫ్, ఇన్సూరెన్స్ వంటివి అమలు చేయడం లేదని తెలిపారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. బ్రిటీషు కాలం నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటిత రంగంలో అమలయ్యే సదుపాయాలు అసంఘటిత రంగంలో అమలయ్యేలా పెద్దఎత్తున పోరాటాలు చేయాలని కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువులు, విద్యుత్తు ఛార్జీలు విపరీ తంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, ఎపికి ప్రత్యేకహోదా ఇస్తామని బిజెపి వాగ్దానాలు చేసిందని, అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కిందన్నారు. వచ్చే నెల రెండో తేదీ నుంచి భీమవరంలో జరగనున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కర్రి నాగేశ్వరరావు, ఎస్.రంగారావు, చిర్ల పుల్లారెడ్డి, జి.నాగేశ్వరరావు, చిటికిన రాము, కరెడ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పింఛను తొలగింపు దారుణం

- అనంతపురం, తిరుపతిలో ఆందోళనలు

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం, తిరుపతి జిల్లాల్లో సోమవారం ఆందోళనలు చేపట్టారు. మున్సిపల్ కార్యాలయాలు, సచివాలయాల ఎదుట సిపిఎం, టిడిపి ఆధ్వర్యంలో నిరసన తెలిపి, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. తిరుపతి, గూడూరులో నిరసన కార్యక్రమాలు జరిగాయి. తిరుపతిలో 11,274 పింఛన్లు రద్దు చేసేందుకు నోటీసులు జారీ చేయడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం అన్నారు. విద్యుత్తు మీటర్లు మూడు ఉన్నాయని, 300 యూనిట్లకు పైబడి కరెంట్ వినియోగిస్తున్నారని తప్పుడు నోటీసులు ఇచ్చి కుట్రపూరితంగా పింఛన్లు రద్దు చేస్తున్నారని విమర్శించారు. ధర్నా అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. గూడూరు పరిధిలోని చెన్నూరు గ్రామ మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం ముందు నిరసన తెలిపారు. గూడూరు పట్టణంలో 600 మందికి వివిధ కారణాలతో పింఛన్లు తొలగించారని జనసేన పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పింఛన్ల తొలగింపును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టారు. రాయదుర్గం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. హిందూపురం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.

వెరిఫికేషన్ పేరుతో సంతకం పెట్టించుకొని పింఛను తొలగించారు

వెరిఫికేషన్ పేరుతో సంతకం పెట్టించుకుని పింఛను తొలగించారని ఓ వికలాంగుడు వాపోయారు. తనకు జరిగిన అన్యాయంపై గుంటూరు జిల్లా కలెక్టర్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ..తనకు వెయ్యి గజాల స్థలం ఉందంటూ తప్పుడు నివేదికతో పింఛను తొలగించారని నగరంలోని 61వ వార్డులో నివసిస్తున్న మల్లె శివశంకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రిపూట వెరిఫికేషన్ పేరుతో పేపరును మడతపెట్టి, తనతో సంతకం చేయించుకొని, తర్వాత పింఛను తొలగిస్తున్నట్లు నోటీసులు ఇచ్చారని తెలిపారు. తనకు ఎలాంటి స్థలమూ లేదని, తన తల్లిదండ్రులు చనిపోయారని, బడ్డీ కొట్టు పెట్టుకొని జీవిస్తున్నానని, పింఛనే జీవనాధారమని చెప్పారు.

నోటీసులు అందుకుని వృద్ధుడు మృతి

చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ ఇరువారానికి చెందిన పళని శెట్టియార్ (68) గత ఎనిమిది సంవత్సరాలుగా సామాజిక ఫించన్ పొందుతున్నాడు. భార్య, కుమారుడు ఉన్నారు. వీరికి చిన్నాపాటి పెంకుటిల్లు మినహా ఎలాంటి ఆస్తులులేవు. ప్రభుత్వం ఇచ్చే పింఛను డబ్బులతోనే జీవనం గడుపుతున్నారు. పింఛను పొందేందుకు అర్హత నిరూపించుకోవాలంటూ వలంటీర్ పళని శెట్టియార్ ఆదివారం శెట్టియార్ ఇంటికి వచ్చి నోటీసు ఇచ్చారు. ఇక పై పింఛను రాదేమోనన్న ఆందోళనతో శెట్టియార్ అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందిన్నట్లు వైద్యులు ధ్రువీకరించారు.

పారిశుధ్య కార్మికులను కొనసాగించాలి

సిఆర్‌డిఎ కమిషనర్‌కు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు వినతిపత్రం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధానిలో గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను జనవరి నుంచి కొనసాగించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్‌ను సోమవారం తన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. రాజధాని 29 గ్రామాల్లో 2017 నుంచి కార్మికులు పనిచేస్తున్నారని వివరించారు. కాంట్రాక్ట్ ఏజెన్సీ టెండర్ కాలం డిసెంబర్‌తో ముగియనుందని తెలిపారు. కొత్త టెండర్ పిలిచి జనవరి నుంచి యథావిధిగా వారి పని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులను పని నుంచి నిలుపుదల చేస్తే వారికి ఉపాధి పోయి కుటుంబాలు రోడ్డు పాలవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధాని గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని తెలిపారు.

ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా కృషి చేసి పనిభద్రత కల్పించాలని కోరారు. ఉద్యోగుల పేరుతో కార్మికులకు గతంలో తొలగించిన సామాజిక పెన్షన్లను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. హామీ ఇచ్చిన విధంగా ఈ నెల 23వ తేదీ నాటికి కార్మికుల జీతాలు చెల్లించినందుకు సిఆర్‌డిఎ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి ప్రజా గర్జన విజయవంతం చేయాలి

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కునగరంలోని తృష్ణ మైదానంలో మంగళవారం లక్ష మందితో ప్రజా గర్జన బహిరంగ సభ జరగనుందని, ఉక్కు ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, నిర్వాసితులు కుటుంబ సభ్యులతో పాల్గొని జయప్రదం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపునిచ్చింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 683వ రోజుకు చేరుకున్నాయి.

ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ విభాగ కార్మికులు కూర్చున్నారు.

మార్గదర్శిపై కఠిన చర్యలు వద్దు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

చిట్‌ఫండ్ కార్యకలాపాలను నిర్వహించే సంస్థలు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నోటీసులకు జవాబు చెప్పాల్సిందేనని మార్గదర్శి చిట్‌ఫండ్ కేసులో హైకోర్టు స్పష్టం చేసింది. అలాగే, చిట్‌ఫండ్ యాక్ట్ 46(3) సెక్షన్‌లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని తెలిపింది. అప్పటి వరకు మార్గదర్శి విషయంలో బలవంతపు చర్యలు చేపట్టరాదని అధికారులను ఆదేశించింది. రిజిస్ట్రేషన్లు, డాక్యుమెంట్ల స్వీకరణ, అనుమతులు, సెక్యూరిటీ డిపాజిట్ విడుదల వంటి అంశాలన్నింటిలోనూ నిబంధనల మేరకు చేయాలని మధ్యతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి సోమవారం ఆదేశాలిచ్చారు. మార్గదర్శి చిట్స్ విషయంలో అధికారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించడం లేదని ఆ సంస్థ అధీకృత ఆఫీసర్ శ్రీనివాసరావు వేసిన అనుబంధ పిటిషన్‌లో ఉత్తర్వులు జారీ చేశారు. చందాదారుల నుంచి ఫిర్యాదుల లేవని, అవకతవలు జరిగితే వాటిని సరిచేయాలని అధికారులు నోటీసులు ఇవ్వాలని చెప్పింది. అదే సమయంలో అధికారులు ఇచ్చిన నోటీసులకు మార్గదర్శి జవాబు ఇవ్వాలని చెప్పింది. నాలుగు వారాల్లోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది.

ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు సిబిఐకు బదిలీ

తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశవ్యాప్తంగా రాజకీయ సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తును సిబిఐకు బదిలీ చేస్తూ తెలంగాణ హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. ఈ కేసులో బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ప్రేమేంద్రరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణార్హత లేదని కొట్టిపారేసింది. సిట్ దర్యాప్తుపై తమకు నమ్మకం లేదంటూ ఈ కేసులో నిందితులు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి డిసెంబర్ 16 నాటికే ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. తీర్పును జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం సోమవారం ప్రకటించింది. సిట్ తరుపున అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ మరోసారి వాదనలు వినిపించారు. కేసును సిబిఐకి అప్పగించడం వల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండబోదని కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో ఉన్నందున సిట్‌తో దర్యాప్తు చేయించాలని కోరారు. ఆయన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తు వివరాలను సిబిఐకి అందజేయాలని సిట్‌ను న్యాయమూర్తి ఆదేశించారు. తీర్పు వెలువడిన అనంతరం బిజెపి తరుపు లాయర్ రామచందరరావు మీడియాతో మాట్లాడారు. సిట్ దర్యాప్తు సరిగా జరగలేదని ఆరోపించారు. రాజకీయ దురుద్దేశాలతోనే కేసు పెట్టారని, అవినీతి కేసుల్లో ఎసిబికి తప్ప, సిట్‌కు విచారణ అధికారం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. కాగా, తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు యత్నించారంటూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు సింహయాజీ, రామచంద్రభారతి, నందకుమార్‌లపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు తీవ్రత దృష్ట్యా దర్యాప్తును సీనియర్ ఐపిఎస్ అధికారి సివి.ఆనంద్ నేతృత్వంలోని సిట్‌కు తెలంగాణ ప్రభుత్వం అప్పగించిన సంగతి తెలిసిందే.

అంతరాష్ట్ర నకిలీ కరెన్సీ, అక్రమ ఆయుధ విక్రయ ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్వాధీనం చేసుకున్న ఆయుధాలతో డిజిపి తదితరులు

అంతరాష్ట్ర అక్రమ ఆయుధ ముఠాలను రాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో అక్రమంగా ఆయుధాలను విక్రయించడంతోపాటు నకిలీ కరెన్సీ మారకం చేస్తున్న ముఠాను అనంతపురం జిల్లా ఎస్‌పి కాగినెల్లి ఫకీరప్ప నేతృత్వంలో స్పెషల్ ఆపరేషన్ టీమ్స్ పక్కా సమాచారంతో అరెస్ట్ చేసినట్లు డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం మంగళగిరిలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిందితులనుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడారు. బళ్లారి, అనంతపురం కేంద్రంగా ఈ ఆయుధ వ్యాపారం నడుస్తోందని తెలిపారు. నకిలీ కరెన్సీ కేసులో నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా, ఈ ఆయుధాల అక్రమ తయారీ గుట్టు వెలుగులోకి వచ్చిందన్నారు. బెంగుళూరుకు చెందిన రౌడీషీటర్లు జంషీద్, ముబారక్, రియాజ్, అమీర్ షాషాలను ఈ కేసుల్లో అరెస్ట్ చేశామని తెలిపారు. మధ్యప్రదేశ్‌లో ఆయుధాలను అక్రమంగా తయారు చేస్తున్నట్లు తేలిందని చెప్పారు. వీరితో పాటు ఆయుధాలు తయారు చేస్తున్న రాజ్ పాల్ సింగ్ అనే కీలక నిందితుడిని కూడా అరెస్ట్ చేశామని తెలిపారు. వీరు గతంలో హత్యలు, నకిలీ కరెన్సీ చెలామణి, ఆయుధాల విక్రయాలు, గంజాయి స్మగ్లింగ్ చేసినట్లు గుర్తించామన్నారు. నిందితుల నుంచి 18 ఆయుధాలతోపాటు 95 రౌండ్ల బుల్లెట్లు 6 అదనపు మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటిలో 9ఎంఎం పిస్టల్స్, తపంచా, రివాల్వర్లు ఉన్నాయని తెలిపారు. ఈ నిందితులపై ఆంధ్రప్రదేశ్‌తోపాటు కర్నాటక, గోవా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కేసులు వున్నాయని చెప్పారు.

ఆరోగ్యశాఖ మంత్రి ఇలాఖాలో భూకబ్జాలు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరోగ్యశాఖ మంత్రి ఇలాఖాలో అడ్డూ, అదుపు లేకుండా భూకబ్జాలు సాగుతున్నాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాల్లో అధికార పార్టీ నేతలు మునిగితేలుతున్నారని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్దాల నుంచి రైతుల సాగులో ఉన్న భూములు జగన్ ప్రభుత్వంలో దేవాదాయ శాఖ భూములుగా మారిన ఘటన ఆరోగ్యశాఖ మంత్రి ఇలాఖాలో జరిగిందని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి యడ్లపాడు మండలం చంఘీజ్‌ఖాన్ పేటకు చెందిన రైతుల స్వాధీనంలో 260 ఎకరాలకుపైగా భూమి ఉందని తెలిపారు. ఒక్క కలంపోటుతో రాత్రికి రాత్రి దేవాదాయ శాఖ పరంకావడం గమనార్హమని పేర్కొన్నారు. న్యాయస్థానం తీర్పుతో భూములపై రైతుల పేర్లతో రైత్వారీ పట్టాలు కూడా అధికారులు గతంలో మంజూరు చేశారని వివరించారు. ఆ భూములపై కన్నేసిన స్థానిక వైసిపి నేతలు కొందరు అధికారులతో చేతులు కలిపి, కొట్టేయడానికి పథకం వేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తన నియోజకవర్గంలో జరుగుతున్న భూదోపిడీ గురించి ఆరోగ్యశాఖ మంత్రికి తెలియదా అని ప్రశ్నించారు. దశాబ్దాల నుంచి భూములు సాగు చేసుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

టిడిపి ఎన్‌ఆర్‌ఐ ఆధ్వర్యంలో 13 మందికి అమెరికాలో ఉద్యోగాలు

టిడిపి ఎన్‌ఆర్‌ఐ విభాగం ఆధ్వర్యంలో 13 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆ విభాగం ఇన్‌చార్జి వేమూరు రవికుమార్, హెచ్‌ఆర్‌డి చైర్మన్ రామాంజనేయులు తెలిపారు.

ఉద్యోగ నియామక పత్రాలను టిడిపి కార్యాలయంలో సోమవారం అభ్యర్థులకు అందించారు. రాష్ట్రంలోని యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో టిడిపి అధినేత చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనలు ఆదేశాలు ప్రకారం హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు అమెరికాలో ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు.

రాష్ట్రాలపై బిజెపి కుట్రపూరిత దాడి

మొదటి పేజీ తరువాయి

చట్టాలను రాష్ట్రాలను సంప్రదించకుండానే మోడీ సర్కారు చేసింది. ఈ చర్య రాష్ట్రాల హక్కులను హరించడమే. ఐఎఎస్‌ల డిప్యూటేషన్‌పై కేంద్రానికే తుది అధికారం కట్టబెడుతూ చేసిన చట్ట సవరణ రాష్ట్రాల హక్కులకు విఘాతం. ఈ చర్యను కేరళతో సహా ఏడు రాష్ట్రాలు వ్యతిరేకించాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్ లేదు. కేంద్రం తెచ్చిన నూతన విద్యా విధానం సైతం రాష్ట్రాల హక్కుల్లో జోక్యమే.

గుప్పెట్లో నిధులు

మోడీ సర్కారు రాగానే ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి రాష్ట్రాల ఆర్థిక వనరులకు గండి కొట్టిందని రాజేష్ చెప్పారు. జిఎస్‌టి వలన రాష్ట్రాల స్వంత ఆదాయ వనరులు దెబ్బతిన్నాయి. కేంద్రంపై ఆధారపడేలా చేశారు. రాష్ట్రాల సొంత పన్ను ఆదాయ వనరులు 69 నుంచి 38 శాతానికి తగ్గాయి. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 42 శాతం వాటా ఇస్తున్నారని మీడియాలో ఊదరగొడుతున్నారు. కానీ రాష్ట్రాలకు ఆదాయాలు పంచని సర్‌ఛార్జీలు, స్పెషల్ ఛార్జీలు పెంచి ఈ కాలంలో రూ.18 లక్షల కోట్లను కేంద్రం ఆర్జించింది. రాష్ట్రాలకు వాటా వచ్చే కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 నుంచి 22 శాతానికి తగ్గించింది. కార్పొరేట్లకు రూ.5 లక్షల కోట్ల రాయితీలిచ్చింది. అమలు సాధ్యంకాని కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్రాల మ్యాచింగ్ గ్రాంట్‌ను 25 శాతం నుంచి 40 శాతానికి పెంచి రాష్ట్రాలపై భారం మోపింది. ప్రభుత్వ నిర్వహణకు రాష్ట్రాలు 60 శాతం ఖర్చు పెడుతుండగా 40 శాతమే కేంద్రం వ్యయం చేస్తోంది. విద్య, వైద్యంలో రాష్ట్రాలే 80 శాతంపైన ఖర్చు చేస్తున్నాయి. కేరళకు ఒక్క ఏడాదిలో జిఎస్‌టి వలన నష్టం రూ.10 వేల కోట్లు, రెవెన్యూలోటు గ్రాంట్ తగ్గుదల వలన 6,717 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా తగ్గుదల వలన 12,800 కోట్లు... వెరసి 30 వేల కోట్లు కోల్పోయింది. ఇది కేరళను అతలాకుతలం చేసిన నష్టంతో సమానం. ఈ నష్టం కేంద్ర కల్పిత విపత్తు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బిజెపిని ప్రజాస్వామ్య వాదులందరూ ప్రతిఘటించాలి. అదే ఎంబికి అర్పించే నిజమైన నివాళి.. అని రాజేష్ పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన పి మధు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధునిగా, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దార్శనికునిగా, కమ్యూనిస్టు సిద్ధాంతకర్తగా ఎంబి చేసిన సేవలు నిరుపమానమన్నారు. ఎంబివికె కార్యదర్శి పి మురళీకృష్ణ ఎంబివికె కార్యకలాపాల వార్షిక నివేదికను సభ ముందుంచారు. ఎంబివికె ట్రస్ట్ కార్యదర్శి వై వెంకటేశ్వరరావు వేదికపై ఆశీనులయ్యారు. తొలుత ఆహ్వానితులకు బిఆర్ తులసీరావు స్వాగతం పలికారు. సభ ప్రారంభానికి ముందు ఎంబి చిత్ర పటానికి ఎంబి రాజేష్, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

పొగాకు రైతు కుదేలు

- వర్షాలకు దెబ్బతిన్న పంటను పీకేస్తున్న వైనం
- నేడు పొగాకు బోర్డు వద్ద ఆందోళన

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

టంగుటూరు మండలం సూరారెడ్డిపాలేనికి చెందిన ఓ రైతు 20 ఎకరాలలో పొగాకు వేశారు. మాండూస్ తుపాను వల్ల కురిసిన వర్షాలకు పంట అంతా పోయింది. తోటలను పీకేశారు. మళ్లీ నాట్లు వేసేందుకు సన్నాహాల్లో ఉన్నారు. రూ.10 లక్షలకుపైగానే నష్టం వాటిల్లింది. అదే ఆలోచనతో ఇంటిలో కూర్చొన్న చోటే కుప్పకూలిపోయాడు.

ప్రస్తుతం పొగాకు రైతుల పరిస్థితి ఇదీ. ఇటీవల కురిసిన వర్షాలకు పొగాకు పంటకు భారీగా నష్టం వాటిల్లింది. నష్టం ఎంతనేదీ అంచనాలు వేయడంలో పొగాకు బోర్డు పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. వ్యవసాయ శాఖ తమ పరిధిలోని పంటలను మాత్రమే ఎన్యూమరేషన్ చేసింది. 69 వేల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు ప్రభుత్వానికి నివేదిక పంపింది. పొగాకు విషయానికి వచ్చే సరికి పూర్తిగా వదిలేశారు. కేంద్రం స్పందించే పరిస్థితి లేదు. పార్లమెంటులో పొగాకు రైతుల విషయం ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రస్తావించారు. అక్కడ నుంచి ఎలాంటి స్పందనా లేదు.

తోటలను పీకేసిన రైతులు

వర్షాలకు తోటలు భారీగా దెబ్బతిన్నాయి. ఎండిపోయి ఆకులు పండాయి. వడలిపోవడంతో చేసేదేమీలేక నాలుగు రోజులుగా తోటలను పీకి గట్లపై కుప్పేస్తున్నారు. మళ్లీ పొగాకు నాట్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టంగుటూరు, కొండపి, జరుగుమల్లి, ఒంగోలు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, సంతనూతలపాడు మండలాల్లో సుమారు పది వేల ఎకరాల్లో తోటలను ఇప్పటికే పీకేశారు. ఎకరాకు కనీసం రూ.40 వేలు పెట్టుబడి పెట్టారు. నెల రోజులు తోటలు పెరిగాయి. కొన్ని చోట్ల దిగుబడి కూడా వచ్చింది. క్యూరింగ్ ముమ్మరంగా సాగాల్సిన సమయంలో వర్షాలు నిలువునా ముంచాయి. ఎక్కువ నష్టం నల్లరేగడి నేలల్లోనే జరిగింది. ఎందుకంటే కురిసిన వర్షం భూమిలోకి ఇంకిపోవడం తక్కువ. దీంతో, వర్షాలకు కురిసిన నీరంతా తోటల్లోనే ఉంది. నాలుగు రోజులపాటు తోటలు నీటిలోనే మునిగాయి. వర్షపు నీరు బయటకుపోవడానికి కూడా వీల్లేకుండా కొన్ని గ్రామాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో పొగాకు తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. టంగుటూరు మం డలంలో దాదాపు అన్ని గ్రామాల్లోనూ తోటలను పీకేశారు.

ఎకరాకు రూ.40 వేలకుపైగా నష్టం

జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో పొగాకు సాగైంది. 40 వేల ఎకరాల్లో పొగాకు తోటలకు నష్టం వాటిల్లింది. పూర్తిగా దెబ్బతిని ఎందుకూ పనికిరాకుండా పది వేల ఎకరాలు ఉంది. దీన్నంతా ఇప్పుడు పీకేశారు. దీనికి ఎకరాకు కనీసం రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకూ నష్టం తప్పలేదు. మిగతా ప్రాంతాల్లో తోటలు తిప్పుకున్నాయి. ఆకులు రంగు మారాయి. ఎకరాకు కనీసం రెండు క్వింటాళు దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. నాణ్యత కూడా తగ్గుతుంది. రంగుమారి లోగ్రేడు ఎక్కువగా వచ్చే ప్రమాదం లేకపోలేదు. రాష్ట్రంలో ఈ ఏడాది 142 మిలియన్ కిలోల పొగాకును పండించేందుకు అనుమతి ఇచ్చారు. దీంట్లో సగం కూడా పండుతుందా? అనేదీ అనుమానమే. మరోవైపు కర్ణాటకలో మార్కెట్ బాగా ఉంది. అక్కడ కూడా దిగుబడి తగ్గినందున ధరపై రైతులు ఆశగా ఉన్నారు. కానీ, పంట తగ్గిపోవడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి.

కనీస స్పందన లేని పొగాకు బోర్డు

పొగాకు బోర్డును కేంద్రం అజమాయిషీ చేస్తోంది. కానీ, ఏమి జరిగినా బోర్డు స్పందన పెద్దగా ఉండడం లేదు.. ఎంపిలు కేంద్రం దృష్టికి తీసుకుపోయినా పెద్దగా స్పందన కనిపించడం లేదు. పంట పీకేస్తున్నా పట్టడం లేదు. కనీసం ఎంత నష్టం జరిగిందనే అంచనాలు కూడా లేవు. వ్యాపారులకు అనుకూలమైన నిర్ణయాల్లో మాత్రం పొగాకు బోర్డు వేగంగానే స్పందిస్తోంది. వ్యాపారులు సిండికేట్‌గా మారి సీలింగు ధర ఇస్తున్నా పట్టించుకోలేదు.

నేడు బోర్డు కార్యాలయం వద్ద రైతుల ధర్నా

పొగాకు రైతులను ఆదుకోవాలని, నష్టపరిహారాలు ఇవ్వాలని, రుణాలు రీషెడ్యూల్ చేయాలని, బ్యారన్‌కు లక్ష రూపాయలు ఇవ్వాలన్న డిమాండ్లతో మంగళవారం ఒంగోలులోని పొగాకు బోర్డు కార్యాలయం వద్ద ధర్నాకు రైతు సంఘం, కౌలు రైతు సంఘం పిలుపునిచ్చాయి. బాధిత రైతులు తరలిరావాలని ఆయా సంఘాల నేతలు కోరారు.

తగ్గుతున్న ఎటిఎంలు

- వ్యయమే కారణమంటున్న బ్యాంకర్లు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సేవలను విస్తరిస్తున్నామని ఒకవైపు చెబుతూనే మరోవైపు ప్రజలకు అవసరమైన ఎటిఎం (ఆటోమేటెడ్ టెల్లర్ మిషన్)లను బ్యాంకులు గణనీయంగా తగ్గిస్తున్నాయి. గత ఏడాది మార్చి లో రాష్ట్ర వ్యాప్తంగా 10,330 ఎటిఎంలు ఉండగా, ప్రస్తుతం 10,091కి పడిపోయింది. అంటే ఒకటిన్నర సంవత్సరంలోనే 239 తగ్గిపోయినట్లు తేలింది. 2019 మార్చి నాటికి రాష్ట్రంలో 9,600 ఎటిఎంలు ఉన్నాయి. అప్పటి నుంచి గతేడాది మార్చి వరకు పెరుగుతూనే ఉన్నాయి. ఆ తరువాత క్రమంగా తగ్గుముఖం పట్టడం ప్రారంభమైంది. ఈ ఏడాది మార్చికి 10,187 ఎటిఎంలు ఉండగా, జూన్ నాటికి 10,095 సెప్టెంబర్ నాటికి 10,091 ఉన్నట్లు లెక్క తేలింది. ఇలా తగ్గిపోవడానికి బ్యాంకర్లు అనేక కారణాలు చెబుతున్నారు. ప్రధానంగా నిర్వహణ భారం పెరిగిపోవడాన్ని ప్రస్తావిస్తున్నారు. ఎటిఎం సక్రమంగా పనిచేయాలం టే ఎసి తప్పనిసరి. 24/7 ఎసి పనిచేయాలంటే విద్యుత్ బిల్లుల భారం పెరుతోందని వారు అంటున్నారు. సెక్యూరిటీ గార్డుల నియామకం కూడా భారంగానే ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం అనేక ఎటిఎంలను సెక్యూరిటీ గార్డులు లేకుండానే నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ నగదు లావాదేవీలు గణనీయంగా పెరిగిపోయాయి. 10 రూపాయల కన్నా ఎక్కువగా జరిగే చెల్లింపులను కూడా ఫోన్‌పే, గూగుల్‌పే వంటి యాప్‌ల ద్వారానే చెల్లిస్తున్నారు. మధ్య తరగతి ప్రజలు కూడా చేతిలో నగదు ఉంచుకోవడం తగ్గించి వేశారు. ఎటిఎంల సంఖ్య తగ్గించడానికి ఇదీ ఒక కారణంగా చెబుతున్నారు.

ఉత్తర భారతంపై చలి పంజా

- బీహార్‌లో పాఠశాలలకు సెలవులు

న్యూఢిల్లీ : ఉత్తర భారతంపై చలి పంజా విసురుతోంది. ఉత్తరాదిలో సోమవారం అనేక ప్రాంతాల్లో 3 నుంచి 7 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. దేశరాజధాని ప్రాంతంలో దట్టమైన పొగమంచు, చలిగాలులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్. బీహార్, ఒడిషా రాష్ట్రాల్లో అధిక ప్రాంతాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉంది. దీంతో ప్రజల జనజీవనం స్థంభించింది. బీహార్‌లో పాట్నా జిల్లాలో 8వ తరగతి వరకూ ఈ ఏడాది మొత్తం సెలవులు ప్రకటించారు. ఉత్తర భారతంలో అత్యల్పంగా రాజస్థాన్‌లోని చురులో సున్నా డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఉత్తరభారతంలో ఈ వారం మొత్తం ఇలాంటి పరిస్థితులే ఉంటాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దట్టమైన పొగ మంచు కారణంగా అనేక రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. కొన్ని రైళ్లను రద్దు చేశారు. విమానాల రాకపోకలకు కూడా ఆలస్యమవుతుంది. రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
నెం.23/2022-23, తేది: 24.12.2022
పనిపేరు : కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు గెట్ నెం.3 అత్యవసర రిపేర్ చేయుట గురించి. **పని విలువ:** రూ. 50,15,123/-. షెడ్యూల్ డౌన్లోడ్ చివరి తేది: 09.01.2023, ఉ.11గం.వరకు. మిగతా వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నెం. 9490165319.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, కన్స్ట్రక్షన్ సర్కిల్, ఒంగోలు
DIPRNo:7215/CL/ADVT/1/1/2021-22

మంత్రి సురేష్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

థెరిసమ్మ (ఫైల్)

జార్జి విద్యా సంస్థల చైర్మన్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాతృమూర్తి చెరుకూరి థెరిసమ్మ (85) ఆదివారం అర్ధరాత్రి మరణించారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాదులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమారుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్నారు. మరొక కుమారుడు డాక్టర్ సతీస్, జార్జివిద్యాసంస్థల సెక్రటరీగా ఉన్నారు. పెద్ద అల్లుడు డాక్టర్ తిప్పేస్వామి సత్యసాయి జిల్లా మడకశిర ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. థెరిసమ్మ భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి మార్కాపురంలోని స్వగృహానికి సోమవారం ఉదయం తీసుకువచ్చారు. సాయంకాలం జార్జి ఘాట్ సమీపంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రముఖుల నివాళి

థెరిసమ్మ భౌతికకాయాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, పలువురు సందర్శించి, నివాళులర్పించారు. మంత్రి సురేష్‌ను పరామర్శిచేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం యర్రగొండపాలెంకు రానున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

ఎల్‌ఐసిహెచ్‌ఎఫ్‌ఎల్ రుణాలు ప్రియం

న్యూఢిల్లీ : ఎల్‌ఐసి హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్‌ఐసిహెచ్‌ఎఫ్‌ఎల్) జారీ చేసే గృహ రుణాలపై వడ్డీ రేట్లను పెంచింది. ఈ రంగం రుణాలపై మరో 35 బేసిస్ పాయింట్లు లేదా 0.35 శాతం పెంచినట్లు పేర్కొంది. దీంతో ఇకపై గృహ రుణాలపై కనీస వడ్డీ రేటు 8.65 శాతం నుంచి ప్రారంభం కానుందని ఆ సంస్థ వెల్లడించింది. సవరించిన రుణ రేట్లు సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. ఇటీవల ఆర్‌బిఐ రెపో రేటును పెంచడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation
విజయవాడ శాఖ
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ-520001,
ఫోన్: 0866-2560404, 2560405.

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.
ఇందు మూలముగా సాధారణ ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింది ఉదహరించిన ఆస్తిని అధికృత అధికారి అయిన దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు **ది. 07-04-2021** తేది నాటికి బకాయి పడిన సొమ్ము **రూ. 25,64,943.87** పై (అక్షరాల ఇరవై ఐదు లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఇతర ఖర్చులు తిరిగి చెల్లించనందున **ది. 11-01-2023** తేది న అధికృత అధికారి అయిన దిగువ సంతకందారు ఇ-వేలం ద్వారా ఆస్తులను అమ్ముటకు నిర్ణయించడమైనది.**"ఎక్కడ ఏది ఉన్నదో అది" "ఎలా ఉన్నదో అలా " "అక్కడ ఏది ఉంటే అది"** అనే ప్రాతిపదికన అమ్మబడును.

ఋణగ్రహీత(లు) మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ కంప రాజేష్ కుమార్ (ఋణగ్రహీత), 2) శ్రీమతి కంప విజయరాణి (సహ-దరకాస్తుదారు),** డోర్.నెం.20-6-76, శ్రీనివాసరెసిడెన్సి, యస్.ఎఫ్-2, రామలింగేశ్వరావు పేట, అయోధ్యనగర్, విజయవాడ-520003 **3) ఆవుల రవీంద్రకుమార్ (తనఖాదారు),** డి.నెం.20-6-137ఏ, 6వ లైను, రామలింగేశ్వరరావుపేట, విజయవాడ-520003.

ఇ-వేలం తేది. 11-01-2023, ధరావత్తు చెల్లించు ఆఖరి తేది. 10-01-2023

స్థిరాస్తి వివరములు: విజయవాడ-520003, రామలింగేశ్వరరావుపేట, 3వ లైన్, డోర్.నెం.20-6-76, ఫ్లాట్ నెం.యస్.ఎఫ్-2 లో ని భూమి మరియు భవనం శ్రీమతి కంప విజయరాణి గారికి చెందినది. షెడ్యూల్ ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిష్ట్రరి, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల విజయవాడ టౌన్, విజయవాడ జిల్లా రిజిష్టర్ ఆఫీస్, కేదరేశ్వరపేట, రామలింగేశ్వరపేట, యన్.టి.యస్.నెం.105, టి.యస్.నెం.16/105, సబ్‌సిక్వేంట్ నెం.23/105, పట్టా నెం.52, క్రొత్త పట్టా నెం.255, అసెస్మెంట్ నెం.3499 ఏ, సబ్‌సిక్వేంట్ అసెస్మెంట్ నెం.186390/2, క్రొత్త అసెస్మెంట్ నెం.144760, మున్సిపల్ వార్డు నెం.23, ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం.21/డి, రెవెన్యూ వార్డు నెం.8, బ్లాక్ నెం.3లో 311.26 చ॥గ॥ల స్థలం కు ఈ దిగువ హద్దులు: **తూర్పు:** దిట్టకవి పూర్ణచంద్రరావు గారి ఆస్థి-37".2', **దక్షిణం:** నూతి లక్ష్మీ కుమారి & ఇతరుల ఆస్థి 75".7', **పడమర:** 30 అడుగుల వెడల్పు మున్సిపల్ రోడ్డు 37".0', **ఉత్తరం:** వెంపటి భవనారాయణ గారి ఆస్థి 75".3' పై సరిహద్దులలో 311.26 చ॥గ॥లు లేదా 260.141 చ॥మీ॥ల స్థలంలో 29.26 చ॥మీ॥లు లేదా 35 చ॥గ॥ల అవిభాజ్యపు ఉమ్మడి వాటా గల స్థలం. షెడ్యూల్ బి: "శ్రీనివాస రెసిడెన్సి" లోని 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.యస్.ఎఫ్-2 కు ఈ దిగువ హద్దులు: **తూర్పు:** ఫ్లాట్ నెం.యస్.ఎఫ్.1, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** మెట్లు మరియు ఫ్లాట్ నెం. యస్.ఎఫ్.3, **ఉత్తరం:** కారిడార్. పై సరిహద్దులలో 628 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 20 చ॥అ॥ల ఉమ్మడి ఏరియా, కార్ పార్కింగ్ ఏరియా, అన్ని సౌకర్యాలతో కలదు.

రిజర్వు ధర రూ.23,50,000/- ధరావత్తు ధర: రూ. 2,35,000/-

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **www.unionbankofindia.co.in and https://www.ibapi.in** నందు చూడగలరు.
అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు **ఫోన్: 9490179390, 0866-2560404 & 2560405,** బ్రాంచ్ మెయిల్ ఐడి: **ubin0806064@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి
చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటిసుగా పరిగణించవలెను.

తేది : 23-12-2022 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వీడియోకాన్ చైర్మన్ వేణుగోపాల్ దూత్ అరెస్ట్

- కొచ్చర్ దంపతులకు కస్టడీ కొనసాగింపు..!
- సిబిఐ కోర్టును కోరిన అధికారులు

ముంబయి : క్విడ్‌ప్రోకో, మానిలాండరింగ్ కేసుల్లో నిందితులుగా ఉన్న చందా కొచ్చర్, దీపక్ కొచ్చర్, వీడియోకాన్ చైర్మన్ వేణుగోపాల్ దూత్‌లకు ఉచ్చు బిగుస్తోంది. సోమవారం దూత్‌ను సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. వీడియోకాన్ – ఐసిఐసిఐ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో ఇప్పటికే కొచ్చర్ దంపతులను కస్టడీకి తీసుకోగా.. మూడు రోజుల విచారణ ముగిసింది. వేణుగోపాల్ అరెస్ట్ నేపథ్యంలో మరింత సమగ్రమైన విచారణకు వీలుగా కొచ్చర్ దంపతులు సహా దూత్‌ను మరో మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టును కోరారు. ముగ్గురిని కలిపి ఒకేసారి విచారిస్తే కేసు కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కోర్టుకు సిబిఐ అధికారులు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంగళవారం (నేడు) నిర్ణయం ప్రకటిస్తామని కోర్టు తెలిపింది. చందాకొచ్చర్ ఐసిఐసిఐ బ్యాంక్ సిఇఒగా ఉన్న కాలంలో వీడియోకాన్ కంపెనీ రూ.3200 కోట్లకుపైగా రుణం తీసుకుంది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, ఆర్‌బిఐ మార్గదర్శకాలు, బ్యాంక్ రుణ విధానాన్ని ఉల్లంఘించి ఐసిఐసిఐ బ్యాంక్ ఈ అప్పు ఇచ్చింది. దీంతో 2012లో దీపక్ కొచ్చర్ కంపెనీకి రూ.64 కోట్ల సొమ్మును వీడియోకాన్ ముట్టజెప్పింది. వీడియోకాన్ పలు బ్యాంక్‌లకు రూ.40వేల కోట్లు ఎగ్గొట్టింది.. అందులో ఈ రూ.3200 కోట్లు కూడా భాగమే.

మోడీ-జెలెన్‌స్కీ ఫోన్ సంభాషణ

న్యూఢిల్లీ: ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణలో ప్రస్తుతం భారత దేశం అధ్యక్షత వహిస్తున్న జి-20 ప్రెసిడెన్సీ గురించి మోడీ చర్చించారు. తన '10 పాయింట్ల శాంతి ప్రణాళిక'కు మద్దతు ఇవ్వాలని మోడీని జెలెన్‌స్కీ కోరారు. ప్రస్తుత యుద్ధ సమయంలో భారత్ అందిస్తున్న సహాయానికి జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు. ఇద్దరు నేతలూ ఫోన్ ద్వారా సంభాషించుకోవడం ఈ ఏడాదిలో ఇది నాలుగోసారి. ఇటీవల జెలెన్‌స్కీ అమెరికా పర్యటన తరువాత ఇదే మొదటిసారి.

చెత్త పన్ను రద్దు చేయాలి

- విశాఖ, మంగళగిరిలో నిరసనలు

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా, విశాఖ)

చెత్త పన్ను రద్దు చేయాలని, ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గుంటూరు మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద, విశాఖ నగరంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసనలు కార్యక్రమాలు జరిగాయి. మంగళగిరి విఎంసిలోని స్పందన కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, టిడిపి ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. మంగళగిరి పట్టణంలో ఎన్నడూ లేని విధంగా ఇంటి పన్నులు పెంచారని విమర్శించారు. నీటి కుళాయిలకు మీటర్లు పెట్టే ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నెలకు రూ.60 అంటున్నారని, ఆ తర్వాత రూ.300 చొప్పున వసూలు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త పన్ను వసూలు కోసం వలంటీర్లను అధికారులు బెదిరిస్తున్నారని, దీంతో వలంటీర్లు ఇంటింటి తిరిగి చెత్త పన్ను చెల్లించకపోతే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని ప్రజలను హెచ్చరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రక్రియను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఐ నాయకులు చిన్ని తిరుపతయ్య, జాలాది జాన్ బాబు, టిడిపి నాయకులు షేక్ హుస్సేన్, గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. చెత్తపన్ను రద్దు చేయాలని కాంగ్రెస్, సిపిఐఎంఎల్ నాయకులు స్పందనలో వినతి పత్రం ఇచ్చారు.

విశాఖలో వార్వా, నివాస్ ఆధ్వర్యాన నిరసన

చెత్త సేకరణ ఛార్జీల చెల్లింపునకు ప్రజలపైనా, శానిటరీ సిబ్బందిపైనా ఒత్తిడి చేయరాదని వార్వా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ ప్రకాశరావు, బిబి గణేష్, నివాస్ అధ్యక్ష, కార్యదర్శులు బి.గురప్ప, పిట్టా నారాయణమూర్తి కోరారు. విశాఖలో జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆస్తి పన్ను పెంపు, చెత్త సేకరణ ఛార్జీలు, ఇంపాక్ట్ ఫీజులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. చెత్త సేకరణ చార్జీలు ఆస్తి పన్నులో భాగమన్నారు. చెత్త సేకరణ పన్నును వ్యతిరేకిస్తూ తాము హైకోర్టులో వేసిన కేసు విచారణలో ఉందని తెలిపారు. అధికారుల ఒత్తిడి వల్ల మరణించిన నాలుగవ జోన్ సచివాలయ శానిటరీ కార్యదర్శి బాకూరి చంద్రమోహన్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. చెత్త వసూలు అంశంపై చిరుద్యోగులు నలిగిపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్వా, నివాస్ సంఘాల నాయకులు కె కిరీటం, బి త్రినాథస్వామి, జి నాయుడుబాబు, కెవి రమణమూర్తి, కె సత్యవతి పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శనగా జివిఎంసి కార్యాలయానికి వెళ్లి, స్పందనలో మేయర్ హరి వెంకట కుమారికి వినతి పత్రం అందజేశారు.

మైలవరం జలాశయంలో దూకి దంపతుల ఆత్మహత్య

- అనాథలైన ఇద్దరు చిన్నారులు

ప్రజాశక్తి - మైలవరం (కడప జిల్లా)

ఇద్దరు బిడ్డలను కట్టపై వదిలి భార్యాభర్తలు జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన సోమవారం కడప జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా మైలవరం మండల పరిధిలోని వేపరాల గ్రామానికి చెందిన పల్లా గోవర్ధన్ (34)కు పక్క గ్రామమైన దొమ్మర నంద్యాలకు చెందిన వరలక్ష్మి (32)కి ఐదేళ్ల కిందట వివాహమైంది. వీరికి కుమారులు నాలుగేళ్ల వైష్ణవ శ్రీసాయి, ఒకటిన్నర సంవత్సరాల హిమకర శ్రీసాయి ఉన్నారు. గోవర్ధన్ కడప నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం మైలవరం కట్టపై పిల్లలను వదిలి జలాశయంలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. తల్లిదండ్రులు నీటిలో దూకడంతో ఏమి చేయాలో పాలుపోని చిన్నారులిద్దరూ ఏడుస్తూ స్థానికులకు కనిపించారు. వారు విషయాన్ని పోలీసులకు చేరవేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దంపతుల కోసం గజ ఈతగాల్లతో వెతికించి మృతదేహాలను వెలికి తీయించారు. విషయం తెలుసుకున్న గోవర్ధన్ తల్లి లక్ష్మీదేవి సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. నాలుగు రోజుల క్రితమే గోవర్ధన్ వేపరాలకు వచ్చారని ఆమె చెప్పారు. తన ఆరోగ్యం సరిగా లేదని, బతకాలని కూడా లేదని గోవర్ధన్ ఈ సందర్భంగా చెప్పాడని ఆమె తెలిపారు. భార్యబిడ్డలతో కలిసి గుడికి వెళ్తున్నాని చెప్పి ఇక్కడకి వచ్చి ప్రాణాలు తీసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Bank శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్‌హల్లి హొసుర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/భౌతిక స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	విజయ్ ప్రకాశ్ బత్తుల/ బండి సునీత/ LBGTR00005263819	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం కవర్ చేయబడిన గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని గుంటూరు గ్రామంలో సర్వే చేయబడని డో.నం.394/ఎ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రకారం ఎసి.4-50 సెంట్లు., టిఎస్ఎ నం.6692/2018-19/జి3 యొక్క సిటీ ప్లానర్ పున:సమీక్ష, ఫ్లోర్ నం.260/2019, తేది: 01.03.2019న ఆమోదించిన గుంటూరు గ్రామంలోని 260-1 చ.గజాలలో డో.నం.394/ఎ1 తూర్పు వైపు ఉన్న సైట్ విస్తీర్ణం 180 చ.గజాలు. ఖాళీ స్థలం ఉన్న దీని హద్దులు: (డో.నం.7-6-848 వద్ద) ఈ సరిహద్దుల పరిధిలో 180 చ.గజాలు. లేదా 150.49 చ.మీటర్లు. ఖాళీ స్థలం మాత్రమే. ఉత్తరం: పాసేజ్ 25'-0", దక్షిణం: తియ్యగుర వెంకటరెడ్డికి చెందిన సైట్ 28'-0", తూర్పు: తియ్యగుర వెంకటరెడ్డికి చెందిన సైట్ 58'-0", పడమర: తలతోటి యేసోబుకు చెందిన సైట్ 58'-0". భౌతిక స్వాధీనతా తేది: 22.12.2022	30.08.2021 Rs 23,22,947.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 27 డిసెంబర్, 2022, అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు. ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

విద్యార్థుల్లో అభ్యసన అంతరాలు తొలగించేందుకు కృషి

పాఠశాల విద్య కమిషనర్ సురేష్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థుల్లో అభ్యసన అంతరాలు తొలగించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యాన అన్ని పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలను పెంపొందించేందుకు అభ్యసన అభివృద్ధి స్థాయి ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 6, 7, 8 తరగతుల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు యూనిసెఫ్, సేవ్ ద చిల్డ్రన్, ఎపి ఉన్నత విద్యామండలి సంయుక్తంగా సెంటర్ ఫర్ ఇనోవేషన్ ఇన్ పబ్లిక్ సిస్టం(సిప్స్)తో అవగాహన ఒప్పందం సోమవారం జరిగింది. సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సురేష్‌కుమార్‌తోపాటు ఉన్నత విద్యామండలి చైర్మన్ కె హేమచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం ప్రకారం డిగ్రీలోపు విద్యార్థులను సామాజిక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఉన్నత విద్యామండలి, బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ (బిసిడిఇ)ల సహకారం ఉంటే 6,7,8 తరగతి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచడానికి మరింత సులభతరమవుతుందని చెప్పారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న కొంతమంది విద్యార్థులతో పిల్లల్లో ఉన్న అభ్యసన అంతరాలను తొలగించడానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడం కోసం విద్యార్థి కరదీపికలను రూపొందించామని సిప్స్ డైరెక్టర్ వల్లి మానిక్కం అన్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి వై నజీర్ అహ్మద్, బిసిడిఈ కార్యదర్శి సిఇవో ఎంఎల్ఎస్ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తైవాన్ చుట్టూ చైనా సైనిక విన్యాసాలు

తైపే : తైవాన్ ద్వీపం చుట్టూ చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఎ) మరోసారి విన్యాసాలు నిర్వహించింది. ఆగస్టు మాసంలో రెచ్చగొట్టే రీతిలో అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసి తైవాన్‌లో పర్యటించిన నేపథ్యంలో పిఎల్ఎ పెద్ద స్థాయిలో విన్యాసాలు నిర్వహించింది. ఈసారి దాన్ని దాటి రికార్డు స్థాయిలో విన్యాసాలు నిర్వహించి ద్వీపాన్ని చుట్టుముట్టగల, బయటి జోక్యందారీ యత్నాలను అడ్డుకోగల సామర్థ్యాలను చైనా ప్రదర్శించింది. ఈ మేరకు విన్యాసాల వీడియోను పిఎల్ఎ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ సోమవారం విడుదల చేశారు. యుద్ధ విమానాలు, బాంబర్లు, యుద్ధ నౌకలు ఈ విన్యాసాల్లో పాల్గొన్నాయి. యుద్ధ విమానాలు తైవాన్‌కు అత్యంత సమీపంగా వెళ్లినట్లు వీడియోలో కనిపిస్తోంది. తైవాన్, చైనాలో అంతర్భాగం, తైవాన్ జలసంధిలో శాంతి సుస్థిరతలను కాపాడాలన్నదే ఈ ఆపరేషన్ లక్ష్యంగా వుంది. అవసరమైన ప్రతి చర్యలు ఏవైనా చేపట్టగలమని ఆ వీడియోలో నావికాదళ అధికారి స్పష్టం చేసినట్లు యుద్ధనౌకలోని రేడియో ప్రసారాలు పేర్కొన్నాయి. కాగా, ఆదివారం ఉదయం నిర్వహించిన ఈ విన్యాసాల్లో మొత్తంగా 71 పిఎల్ఎ యుద్ధ విమానాలు, ఏడు యుద్ధ నౌకలు పాల్గొన్నట్లు తైవాన్ సాయుధ బలగాలు తెలిపాయి.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు నెం. WAT_REPL_TIB_CIB_KRPU
పని పేరు: వాల్తేరు డివిజన్ నందు (1) చీపురుపల్లి & పార్వతీపురం టవున్ వద్ద రైలు సమాచార ప్రదర్శన బోర్డులు రీప్లేస్‌మెంట్ (2) కోరాపుట్ వద్ద రైలు సమాచార ప్రదర్శన బోర్డులు మరియు కోచ్ గైడెన్స్ ప్రదర్శన బోర్డులు రీప్లేస్‌మెంట్, (3) దామన్‌జోడి, పొందూరు, తిలారు స్టేషన్లు వద్ద PC ఆధారిత అనౌన్స్‌మెంట్ రీప్లేస్‌మెంట్ & (4) కొత్తవలస జంక్షన్, చీపురుపల్లి, నౌపద జంక్షన్, స్టేషన్లు వద్ద కోచ్ గైడెన్స్ ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయుట. వాల్తేరు డివిజన్ నందు (1) చీపురుపల్లి, పార్వతీపురం టవున్ వద్ద రైలు సమాచార ప్రదర్శన బోర్డులు (2) కోరాపుట్ వద్ద రైలు సమాచార ప్రదర్శన బోర్డులు మరియు కోచ్ గైడెన్స్ ప్రదర్శన బోర్డులు, (3) దామన్‌జోడి, పొందూరు, తిలారు, స్టేషన్లు వద్ద PC ఆధారిత అనౌన్స్‌మెంట్,(4) కొత్తవలస జంక్షన్, చీపురుపల్లి, నౌపద జంక్షన్ స్టేషన్లు వద్ద కోచ్ గైడెన్స్ ప్రదర్శన బోర్డులు 7 సంవత్సరాల కాలంనకు సమగ్ర వార్షిక నిర్వహణ.
ప్రకటిత విలువ: ₹3,15,03,263/-, బయానా: ₹3,07,500/-, పని పూర్తి చేయు కాలం: 108 నెలలు, ఆఫర్ చెల్లుబాటు (రోజులు): 60.
బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 30.12.2022.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం:
13.01.2023న 1730 గంటలకు
ఈ టెండర్లు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.
ఇ-టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి వివరములు లభించు వెబ్ సైట్: **http://www.ireps.gov.in**
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు
PR-851/N/22-23

ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Edelweiss Ideas create, values protect
రిజిష్టర్డు ఆఫీసు: 5వ అంతస్తు, టవర్-3, వింగ్ బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్ల (వెస్ట్), ముంబయి-400070,
బ్రాంచి ఆఫీసు: నం.7-1-24/ఆర్‌టి/401 (పార్ట్) 403&404, 4వ అంతస్తు, రొక్షోన టవర్స్-బ్లాక్-బి, గ్రీన్‌లాండ్స్ సిగ్నల్, బేగంపేట్, హైదరాబాద్-500016.

ఇ-యాక్షన్- చట్టబద్ద 30 రోజుల అమ్మకపు ప్రకటన
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద ఇ-వేలం ద్వారా అమ్మకం. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారుకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొనబడిన ఆస్తిని, రుణ బకాయిలను రికవరీచేయు వరకు సదరు పట్టికలో పేర్కొన్నట్లుగా మొత్తాల రికవరీ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది.** సదరు ఆస్తి రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులచేత పొందిన రుణం కొరకు **మెసర్స్ ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టుపెట్టబడినది. సెక్యూర్డ్ క్రెడిటర్ దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకొన్నారు.

క్ర. సం.	రుణగ్రహీతలుసహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	రికవరీ మొత్తాలు	రిజర్వు ధర & ధరావత్తు	వేలం తేది & సమయం	పరిశీలించు తేది& సమయం	లాంఛనప్రాయ స్వాధీనతా తేది
4	బోయలపల్లి రంగసాయి (రుణగ్రహీత) & బోయలపల్లి సరోజిని (సహ-రుణగ్రహీత)	ఎల్ఎఎన్ నం. ఎల్‌విజెఎస్‌టిఎల్0000018799 క్రింద రూ.26,38,826.68పై.లు (రూపాయలు ఇరువై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరువై ఆరు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు ఎల్ఎఎన్ నం. ఎల్‌విజెఎస్‌టిఎల్0000087552 క్రింద రూ.3,10,668.77పై.లు (రూపాయలు మూడు లక్షల పది వేల ఆరు వందల అరవై ఎనిమిది మరియు డెబ్బై ఏడు పైసలు మాత్రమే) 22.12.2023 నాటికి పూర్తి మొత్తాలు: రూ.29,49,495.45పై.లు (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల నలభై తొమ్మిది వేల నాలుగు వందల తొంబై ఐదు మరియు నలభై ఐదు పైసలు మాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ+ చట్టబద్ధ వ్యయాలు.	రూ.44,72,000/- (రూపాయలు నలభై నాలుగు లక్షల డెబ్బై రెండు వేలు మాత్రమే), ధరావత్తు డిపాజిట్ రూ.4,47,200/- (రూపాయలు నాలుగు లక్షల నలభై ఏడు వేల రెండు వందలు మాత్రమే)	07.02.2023న ఉ.11గం.ల నుండి మ.12గం.ల వరకు (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)	10.01.2023న ఉ.11.00 గం.ల నుండి మ॥ 3.00 గం.లు మధ్య.	26-Oct-2022
సెక్యూర్డ్ అసెట్ వివరణ: లైన్ బ్రోడిపేట్, గుంటూరు 522002 వద్ద టి.ఎస్.నం.435, వార్డు నం.2, బ్లాక్ నం.7, 2/12, "సుమా తేజ రెసిడెన్సీ"అపార్టుమెంట్, మూడవ అంతస్తు, ఫ్లాట్ నం.సి, డోర్ నం.5-13-2తో ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: కంజర్వెన్సీ లేన్, దక్షిణం: చిత్ర వెంకట రెడ్డికి చెందిన ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: దావుకూరి లక్ష్మీనారాయణకు చెందిన ఆస్తి, ఈ సరిహద్దుల్లో 656-6చ.గ.లు లేదా 549.04చ.మీ.ల విస్తీర్ణంలో ఫ్లాట్ నం.సి, 1118చ.అ.ల ప్లింత్ ఏరియా, డబుల్ బెడ్ రూము యొక్క మూడవ అంతస్తులో సుమా తేజ రెసిడెన్సీ యొక్క 36.5చ.గ.లు లేదా 29.68చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగం. సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై & ఫ్లాట్ నం.బి, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై & ఫ్లాట్ నం.డి, ఉత్తరం: ఉమ్మడి కారిడార్ & ఉమ్మడి దారి.						
12	సబ్బినేని నాగేశ్వర రావు (రుణగ్రహీత) & ఎస్. కామేశ్వర రావు (సహ-రుణగ్రహీత), సబ్బినేని పద్మ (సహ-రుణగ్రహీత) & సబ్బినేని రాము (సహ-రుణగ్రహీత)	ఎల్ఎఎన్‌నం.ఎల్‌విజెఎస్‌టిఎల్0000028526 క్రింద 22.12.2022 నాటికి రూ.7,27,200. 53పై.లు (రూపాయలు ఏడు లక్షల ఇరువై ఏడు వేల రెండు వందలు మరియు యాభై మూడు పైసలు మాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ+ చట్టబద్ధ వ్యయాలు.	రూ.38,83,600/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల ఆరు వందలు మాత్రమే), ధరావత్తు డిపాజిట్ రూ.3,88,360/- (రూపాయలు మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల మూడు వందల అరవై మాత్రమే)	31.01.2023న ఉ.11గం.ల నుండి మ.12గం.ల వరకు (5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)	10.01.2023న ఉ.11.00 గం.ల నుండి మ॥ 3.00 గం.లు మధ్య.	28.05.2022
సెక్యూర్డ్ అసెట్ వివరణ: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిష్ట్రీ పరిధిలో ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామం, గ్రామపంచాయతి పిన్-521241 వద్ద ప్లింత్ ఏరియా 1000చ.అ.లు (గ్రౌండ్ ఫ్లోర్), 1000చ.అ. (మొదటి అంతస్తు)తో ఆర్.ఎస్.నం.284/2, సబ్-డివిజన్ ఆర్.ఎస్.నం.284/2బి లోగల 172చ.గ.లు లేదా 143.815చ.మీ.ల విస్తీర్ణంతో డోర్ నం.6-109గల ఒక ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్. సరిహద్దులు: ఉత్తరం: చిగల్లసాంబశివ రావు సైటు, దక్షిణం: ఇంగ్రీసు మరియు ఎగ్రీసు కొరకు వెండరుచే వదలిన బజారు, తూర్పు: 2 గజాల కాలి నడక దారి, పడమర: చెరుకూరి వేంకటేశ్వర రావు ఆస్తి.						

గమనిక: 1) వేలం అమ్మకం వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్ నిర్వహించబడుతుంది. మరియు ఈ బిడ్డరుదారులు మాత్రమే వాలిడ్ ఇమెయిల్, ఐడి ప్రూఫ్, ఫోటో ప్రూఫ్, పాన్ కార్డు కలిగియుండవలెను మరియు డిమాండ్ డ్రాఫ్టు/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు చెల్లించిన రుజువులు కలిగియున్న వారు మాత్రమే ఈ **"ఆన్ లైన్ ఇ-వేలం"**లో పాల్గొనుటకు అర్హత కలిగియుంటారు.
2) ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ధరావత్తును డిమాండ్ డ్రాఫ్టు/ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టిచేత చెల్లించంవలెను: బెనెఫిషరీ పేరు: ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,
3) బ్యాంకు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖాతా నం.65226845199, సార్ఫసీ యాక్షన్: ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్:ఎస్‌బిఐఎన్0001593.
4) ధరావత్తుతోపాటు ఆన్‌లైన్ దరఖాస్తు బిడ్ ఫారం దాఖలుచేయుటకు చివరి తేది: 30.01.2023.
5) అమ్మకం యొక్క వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్:https://sarfaesi.auctiontiger.net ను దర్శించండి లేదా దయచేసి శ్రీ మౌలిక శ్రీమలి ఫోన్: +91-6351896643/9173528727, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి:Support@auctiontiger.net.ను సంప్రదించవచ్చును.

మొబైల్ నం.8019823222 సం/- అధీకృత అధికారి
తేది: 27.12.2022 ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం

పింఛన్లు - కోతలు

సామాజిక పెన్షన్లలో పెద్ద ఎత్తున కోత పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమౌతోందన్న వార్తలు కలవరం సృష్టిస్తున్నాయి. పింఛనుదారుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తున్నాయి. జనవరి నుండి కొత్తవారికి కూడా ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం, అదే సమయంలో ప్రస్తుతం ఇస్తున్న వారికి ఉడబెరకడానికి సిద్ధపడటంలో మతలబేంటో అర్థం కాదు. పోనీ, అనర్హులను నిజంగా గుర్తించి, ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నారా అంటే అదీ లేదు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం ప్రస్తుతం అనర్హతా నోటీసులు అందుకున్న వారిలో అత్యధికులు పోషణ కోసం ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడిన వారే! ప్రభుత్వం ప్రతి నెలా ఇస్తున్న కొద్దిపాటి మొత్తంతో వారి జీవనమంతా సాగిపోదు. కానీ, వేన్నీళ్లకు చన్నీళ్లలా కొంత మేర ఊరట కలిగిస్తుంది. గత ఎన్నికల ముందు ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ కూడా అదే! కానీ, ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దానికి అనుగుణంగా లేవు. 'అవ్వా తాతల పింఛను పెంచుకుంటూ పోతాం...' అని చెప్పిన ఆయన అసలుకే ఎసరు పెట్టే చర్యలు చేపడతారని లబ్ధిదారులు ఊహించలేకపోయారు. అందుకే, పెన్షన్ల కోత విషయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఏ ఇతర చర్యల కన్నా చర్చనీయాంశంగా మారింది.

ప్రస్తుతం పెన్షన్ అందుకుంటున్న వారిలో రాష్ట్ర వ్యాప్తంగా 1.50 లక్షల మందికి పైగా లబ్ధిదారులను ప్రభుత్వం ఇప్పటికే అనర్హులుగా గుర్తించినట్లు చెబుతున్నారు. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన లేకపోయినప్పటికీ అన్ని జిల్లాల్లో అందుతున్న అనర్హతా నోటీసులు ఇదే విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో 12,500 మందిని అనర్హులుగా తేల్చినట్లు సమాచారం. అనంతపురం జిల్లాలో 12 వేల మందికిపైగా, సత్యసాయి జిల్లాలో 8,500 మందికిపైగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనే 16 వేల మందికిపైగా అనర్హతా నోటీసులు అందినట్లు సమాచారం. ప్రతి జిల్లాలోనూ కనీసం 7 వేల మందిపైన వేటు వేయడానికి రంగం సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. వీరందరు ఎవరు? వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, అక్కడక్కడ కొందరు కళాకారులు! కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందనో, రేషన్ కార్డులో పేర్లున్న వారిలో ఎవరో ఒకరికి ఆదాయం ఎక్కువగా ఉందనో, నాలుగు చక్రాల వాహనం ఉందనో వీరిని లబ్ధిదారుల జాబితా నుండి తొలగించడం ఎంత దారుణం? ఏ దిక్కు లేకుండా అనాథలుగా ఉంటేనే పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందా? పోనీ, ప్రభుత్వం చేసిన నిర్ధారణలైనా ఖచ్చితంగా ఉన్నాయా అంటే అదీ లేదు. తప్పుల తడికలుగా చేసిన అనేక సర్వేలే తాజా అనర్హుల జాబితాకు ఆధారమని ఆరోపణలు వస్తున్నాయి. అదే నిజమైతే సామాజిక పెన్షన్లు ఇవ్వడంలోని అసలు లక్ష్యమే దెబ్బతింటుంది.

ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి. క్షేత్రస్థాయి దాకా ఉన్న వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుంటూ గ్రామ, వార్డు స్థాయిలో సభలు నిర్వహించాలి. స్థానిక సంస్థల ప్రతినిధులతో పాటు, ప్రజలను, పార్టీలను, వివిధ ప్రజాసంఘాలను భాగస్వాములను చేస్తూ సభలు నిర్వహించాలి. ఆ సభలలోనే లబ్ధిదారులను గుర్తించాలి. అర్హులకు ఏ మాత్రం నష్టం జరగకుండా చూడాలి. అంతవరకు అనర్హుల పేరుతో పెన్షన్ల నిలిపివేత నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలి. కరోనా కష్టకాలంలో పెన్షన్లతో పాటు ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు ప్రజలకు ఎంతో కొంత ఊరటనిచ్చాయి. ఇప్పటికీ, ఆ సంక్షోభ కాలం పూర్తిగా ముగిసిపోలేదు. అనేక కుటుంబాలు ఆర్థిక సంక్షోభం నుండి ఇంకా బయటపడనే లేదు. ఈ పరిస్థితుల్లో పెన్షన్ల భారాన్ని తగ్గించుకోవాలన్న పేరిట ప్రభుత్వం ఇలా చేయడం ఏమాత్రం సబబు కాదు! మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్లు సాధ్యమైనంత త్వరగా మూడు వేల రూపాయలకు పెన్షన్ మొత్తాన్ని పెంచడంతో పాటు, లబ్ధిదారుల పరిధిలోకి మరిన్ని కుటుంబాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజానీకానికి పూర్తి స్థాయిలో ఊరట లభిస్తుంది.

మహనీయుల మాట

ఈ రోజు అమెరికా ఉగ్రవాదాన్ని అడ్డం పెట్టుకుని యుద్ధాలను సమర్థించుకుంటోంది. కాని తన దేశానికి బయట ప్రజలను చంపడం కోసం సైన్యాలను పంపడమంటే అదే ఉగ్రవాదం.

- ఇవో మోరెల్స్,
బొలీవియా పూర్వ అధ్యక్షుడు.

ఆవరిస్తున్న పారిశ్రామిక మాంద్యం

చిన్న, మధ్య తరహా పారిశ్రామిక రంగాలను ఊపిరాడకుండా చేయడం కూడా అసమానతల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. నయా ఉదారవాద విధానాలు మాత్రమే కాక, ప్రస్తుత ప్రభుత్వపు తప్పుడు విధానాలు కూడా దీనికి కారణం. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు చేసే ఉత్పత్తుల స్థానాన్ని బడా పరిశ్రమల ఉత్పత్తులు ఆక్రమిస్తాయి. అవే సరుకులు చిన్న పరిశ్రమల్లో గనుక తయారైతే, వాటిని తయారు చేయడానికి ఎక్కువమంది కార్మికులు అవసరం అవుతారు. వాటిని ఇప్పుడు బడా పరిశ్రమల్లో ఉత్పత్తి చేస్తున్నారు గనుక అందుకు తక్కువ మంది కార్మికులు సరిపోతారు. ఆ విధంగా కూడా కార్మిక వర్గపు స్థూల ఆదాయం తగ్గిపోతుంది. అది వారి కొనుగోలుశక్తిని మరింత దెబ్బ తీస్తుంది. అందువలన పారిశ్రామిక సరుకుల డిమాండ్ మరింత తగ్గుతుంది.

ప్రభాత్ పట్నాయక్

అక్టోబర్ 2021 మాసంతో పోల్చితే అక్టోబర్ 2022లో పారిశ్రామిక ఉత్పత్తి సూచిక 4 శాతం పడిపోయింది. సహజంగానే దీని గురించి చర్చ జరుగుతోంది. ఇలా పడిపోవడానికి కోవిడ్ లాక్‌డౌన్ కారణం అంటూ సాకులను ఇప్పుడు చూపించడం సాధ్యం కాదు. ఎందుకంటే ఈ కాలంలో కోవిడ్ ప్రభావం ఆర్థిక వ్యవస్థ మీద ఏమీ లేదు. కాబట్టి ఈ మారు పారిశ్రామిక ఉత్పత్తి ఈ విధంగా పడిపోవడం మన దేశ ఆర్థిక వ్యవస్థలో లోతుగా వేళ్ళూనుకునివున్న ఏదో రోగాన్ని సూచిస్తోంది.

అయితే, తక్షణం కనిపిస్తున్న ఈ పారిశ్రామిక ఉత్పత్తి పతనాన్ని మాత్రమే చూస్తే గత కొంత కాలంనుంచీ మన పారిశ్రామిక ఉత్పత్తిలో ఎదుగూ బొదుగూ లేకుండా ఉంటున్నదన్న వాస్తవం మరుగున పడిపోతుంది. పారిశ్రామిక ఉత్పత్తి సూచికను లెక్కించేందుకు ప్రాతిపదికగా ఒకానొక సంవత్సరపు ఉత్పత్తిని మూల సంవత్సరంగా ఎంచుకుంటారు. అయితే, మన ప్రభుత్వం ఆ మూల సంవత్సరాన్ని పదే పదే మార్చేస్తూ వుంటుంది. అందువలన వేర్వేరు మూల సంవత్సరాల ప్రాతిపదికన లెక్కించే పారిశ్రామిక సూచికలను పోల్చి చూడడం గందరగోళంగా ఉంటుంది. దానిని నివారించేందుకు మనం 2011-12 మూల సంవత్సరంగా లెక్కించిన సూచికను ప్రాతిపదికగా తీసుకుందాం. మన దగ్గర ఉన్న తాజా ప్రాతిపదిక అదే.

2011-12 నుంచి 2019-20 వరకూ, అంటే కరోనా మహమ్మారి కన్నా ముందరి కాలంలో, మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి కేవలం 29 శాతం మాత్రమే పెరిగింది. అంటే సగటున ఏడాదికి 3.2 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. ఇది చాలా తక్కువ. అంతకు మునుపటి ఏ కాలానికి సంబంధించిన పారిశ్రామిక ఉత్పత్తితో పోల్చినా ఇది చాలా తక్కువ. మన నయా ఉదారవాద మేధావులు 1951-1965 సంవత్సరాల మధ్య కాలాన్ని "హిందూ వృద్ధి రేటు కాలం"గా పరిగణిస్తారు. ప్రభుత్వ జోక్యం మితిమీరిపోయివున్నందున ఆ కాలంలో దేశంలో ఆర్థిక వృద్ధి చాలా తక్కువగా నమోదైందని విమర్శిస్తారు. ఎదుగూ బొదుగూ లేని ఆర్థిక వృద్ధి అని చెప్పడానికి వెటకారంగా "హిందూ వృద్ధిరేటు" అని అంటారు. అయితే, అటువంటి కాలంలో కూడా వృద్ధి 7 శాతం మించి ఉంది (1956 ప్రాతిపదికన). 2004-05 మూల సంవత్సరంగా లెక్కిస్తే 2004 నుంచి 2014-15 మధ్య కాలంలో పారిశ్రామిక వృద్ధి 5.87 శాతం ఉంది.

అంటే ఇటీవల కాలంలో పారిశ్రామిక వృద్ధి రేటు బాగా పడిపోయిందని స్పష్టం అవుతోంది. ఇంతకాలమూ నయా ఉదారవాద మేధావులు దేశ ఆర్థిక వృద్ధి గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువ వేగంగా సాగుతోందని, దేశం ముందుకు దూసుకుపోతోందని చెప్పుకుంటూ వచ్చిన దానికి వాస్తవ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. స్వాతంత్ర్యానంతరం నయా ఉదారవాద విధానాలు అమలైన కాలంలో పారిశ్రామిక వృద్ధి అంతకు ముందరి కాలపు సగటు వృద్ధి కన్నా తక్కువగా ఉంది. అంతేగాక, నయా ఉదారవాద కాలంలో కూడా ఇటీవల వేగం మరీ తగ్గింది. ఈ పారిశ్రామిక వృద్ధి సూచికను లెక్క వేయడంలో చిన్న, మధ్య తరహా పారిశ్రామిక యూనిట్లను పరిగణనలోకి తగిన విధంగా తీసుకోరు. ఇటీవలి కాలంలో ఆ చిన్న, మధ్య తరహా యూనిట్లు తీవ్ర సంక్షోభంలో పడ్డాయి. నయా ఉదారవాద విధానాల కారణంగా వాటికి ప్రభుత్వ మద్దతు నిలిచిపోయింది. అయితే, అది ఒక్కటే వాటి సంక్షోభానికి కారణం కాదు. దానికి తోడు మోడీ ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి వంటి తప్పుడు విధానాలతో వాటిని మరింత సంక్షోభంలోకి నెట్టింది. ఆ యూనిట్ల పరిస్థితిని కూడా లెక్కలోకి తీసుకుంటే వాస్తవ పారిశ్రామిక వృద్ధి సూచిక ఇంకా తక్కువగా ఉంటుంది.

కోవిడ్ అనంతర కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి తిరిగి కోలుకోవడం చాలా బలహీనంగా ఉంది. మామూలుగానైతే, సరుకుల ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినప్పుడు ఆ సరుకులకు డిమాండ్ వాయిదా పడుతుంది. అనంతరం మళ్ళీ వృద్ధి సంభవించి వేగం పుంజుకున్నప్పుడు అంతవరకూ బిగబట్టుకున్న డిమాండ్ సాధారణ డిమాండ్ కు అదనంగా తోడవుతుంది. అందుకే యుద్ధం జరిగిన కాలంలో ఉత్పత్తికి అంతరాయం కలిగిన తర్వాత యుద్ధానంతర కాలంలో ఉత్పత్తి ఒక్కసారి పుంజుకుంటుంది. కాని కోవిడ్ అనంతర కాలంలో మాత్రం అటువంటి పుంజుకోవడం అనేది ఏదీ జరగలేదు. అంతేగాక, అంతవరకూ కొనసాగిన మాంద్యం ఆతర్వాత కూడా కొనసాగడమే గాక, మరింత దిగజారింది. ఆ విధంగా పారిశ్రామిక మాంద్యం మన ఆర్థిక వ్యవస్థ సహజ స్వభావం కింద మారిపోయింది. ఈ విధంగా మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎందుకు తయారైంది?

ఇక్కడ రెండు అంశాలు అత్యంత ప్రాధాన్యతను కలిగివున్నాయి. ఆదాయాలలో పెరుగుతున్న అసమానతల ఫలితంగా పారిశ్రామిక సరుకులకు డిమాండ్ అంతకంతకూ కుంచించుకు పోతోంది. అత్యధికులుగా ఉన్న ప్రజానీకపు కొనుగోలుశక్తి పరిమితంగా ఉండడమే గాక, పెరుగుతున్న ఆదాయాల అసమానతల కారణంగా...వాళ్ళ కొనుగోలుశక్తి సాపేక్షంగా తగ్గుతోంది కూడా. ఇది నయా ఉదారవాద విధానాల పుణ్యమే. నాలుగేళ్ళకోమారు నిర్వహించే సర్వేల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో వాస్తవ తలసరి ఖర్చు 2011-12 కి, 2017-18 సంవత్సరాల మధ్య 9 శాతం మేరకు తగ్గిపోయింది. ఇందులో శ్రామిక ప్రజల తలసరి ఖర్చు ఇంకా ఎక్కువే తగ్గిపోయింది. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల్లోని భూస్వాములకు, ధనిక రైతులకు ఆదాయాలు తగ్గిపోయింది ఏమీ లేదు. వారిని మినహాయించి లెక్క వేస్తే గ్రామీణ పేదల తలసరి ఖర్చు మరీ తక్కువగా ఉంటుంది. గ్రామీణ భారతంలో తలసరి ఖర్చు తగ్గడంతో పారిశ్రామిక సరుకుల డిమాండ్ తగ్గడం అనివార్యంగా జరుగుతుంది.

గ్రామీణ పేదల ఆదాయాలు తగ్గడానికి, పట్టణాల్లోని శ్రామికుల ఆదాయాలు తగ్గడానికి లింకు ఉండడం నయా ఉదారవాదకాలపు లక్షణం. గ్రామీణ పేదరికం పెరిగితే అక్కడివారు పట్టణాలకు వలసలు వస్తారు. దాంతో పట్టణాల్లో ఉద్యోగాల కోసం పోటీ పడేవాళ్ళు పెరుగుతారు. దానివలన పట్టణ కార్మికుల వేతనాలు కూడా తగ్గిపోతాయి. అందువలన కూడా పారిశ్రామిక సరుకుల డిమాండ్ తగ్గిపోయి మాంద్యం పెరుగుదలకు దోహదం చేస్తుంది.

గ్రామీణ పేదల ఆదాయాలు తగ్గడానికి, పట్టణాల్లోని శ్రామికుల ఆదాయాలు తగ్గడానికి లింకు ఉండడం నయా ఉదారవాద కాలపు లక్షణం. గ్రామీణ పేదరికం పెరిగితే అక్కడివారు పట్టణాలకు వలసలు వస్తారు. దాంతో పట్టణాల్లో ఉద్యోగాల కోసం పోటీ పడేవాళ్ళు పెరుగుతారు. దానివలన పట్టణ కార్మికుల వేతనాలు కూడా తగ్గిపోతాయి. అందువలన కూడా పారిశ్రామిక సరుకుల డిమాండ్ తగ్గిపోయి మాంద్యం పెరుగుదలకు దోహదం చేస్తుంది.

చిన్న, మధ్య తరహా పారిశ్రామిక రంగాలను ఊపిరాడకుండా చేయడం కూడా అసమానతల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. నయా ఉదారవాద విధానాలు మాత్రమే కాక, ప్రస్తుత ప్రభుత్వపు తప్పుడు విధానాలు కూడా దీనికి కారణం. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు చేసే ఉత్పత్తుల స్థానాన్ని బడా పరిశ్రమల ఉత్పత్తులు ఆక్రమిస్తాయి. అవే సరుకులు చిన్న పరిశ్రమల్లో గనుక తయారైతే, వాటిని తయారు చేయడానికి ఎక్కువమంది కార్మికులు అవసరం అవుతారు. వాటిని ఇప్పుడు బడా పరిశ్రమల్లో ఉత్పత్తి చేస్తున్నారు గనుక అందుకు తక్కువమంది కార్మికులు సరిపోతారు. ఆ విధంగా కూడా కార్మికవర్గపు స్థూల ఆదాయం తగ్గిపోతుంది. అది వారి కొనుగోలుశక్తిని మరింత దెబ్బ తీస్తుంది. అందువలన పారిశ్రామిక సరుకుల డిమాండ్ మరింత తగ్గుతుంది.

సంపద ఉత్పత్తి క్రమంలో ఏర్పడే అదనపు విలువలో అంతకు మునుపటికన్నా అధికంగా వాటా పొందిన వర్గాలవారు కూడా ఉన్నారు కదా? మరి వారు అంతకు ముందుకన్నా అదనంగా పారిశ్రామిక ఉత్పత్తులు కొనుగోలు చేస్తారు కదా? అన్న ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది. నయా ఉదారవాద విధానాలు అమలు మొదలైన తొలి సంవత్సరాలలో ఇటువంటి పరిస్థితి ఉండేది. నయా ఉదారవాద విధానాలు మొదలుకాక మునుపు పలు పారిశ్రామిక సరుకులు దేశీయంగా ఉత్పత్తి అయ్యేవి కావు. వాటి దిగుమతుల మీద కూడా ఆంక్షలు ఉండేవి. అటువంటి సరుకులకు డిమాండ్ చాలా ఉండేది. అలా పేరుకుపోయిన డిమాండ్ నయా ఉదారవాద విధానాలు మొదలై, ఆంక్షలు తొలగిపోగానే ఒక్కసారిగా బైటకు తన్నుకొచ్చింది. దాని వలన మొదట్లో ఆర్థిక వృద్ధి కొద్ది సంవత్సరాలపాటు వేగంగా సాగింది. అయితే, ఆ క్రమంలో దేశంలోని మిగులు సంపదలో చాలా భాగం విదేశాల సరుకుల కొనుగోలుకు బైటకు తరలిపోయింది కూడా. ఇప్పుడు దాని పర్యవసానాలు కనిపిస్తున్నాయి. 'యంత్రాలు, విడిభాగాలు' రంగం, వినిమయ సరుకుల రంగం-ఈ రెండింటిలోనూ వృద్ధిరేటు తక్కిన రంగాలకన్నా మరీ తక్కువగా ఉంది. అక్టోబర్ 2022 లో వినిమయ సరుకుల రంగంలో వృద్ధి 2011-2012 నాటికన్నా కూడా తక్కువగా ఉంది. ఇక యంత్రాలు విడిభాగాల రంగం దాదాపు 2011-12 నాటి స్థితిలోనే ఉండిపోయింది. దీనికి కారణం ఆ రంగాల్లో ఉత్పత్తి అయ్యే సరుకులు విదేశాల నుండి కూడా దిగుమతి అవుతూ వుండడమే.

కాబట్టి పారిశ్రామిక మాంద్యం నెలకొనడానికి కారణం నయా ఉదారవాద విధానాలే. ఆ విధానాల కారణంగా ఆదాయాల్లో శ్రామిక ప్రజల వాటా తగ్గిపోయి వారి కొనుగోలుశక్తి పడిపోయింది. దానికి తోడు దిగుమతులు కూడా పెరిగిపోయాయి.

ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ఈ ప్రభుత్వం చేసిందేమిటి? మౌలిక వసతుల కల్పన రంగంలో (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రైవేటు రంగ వ్యయాన్ని పెంచడానికి వీలుగా ప్రైవేటు రంగానికి ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి రుణాలు విరివిగా ఇప్పించింది. ఇది ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికా ? లేకపోతే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అమలు చేయడంలో భాగమా ? అన్నది అటుంచితే ఇది ప్రభుత్వ రంగ బ్యాంకులవద్ద నిరర్థక ఆస్తులు విపరీతంగా పేరుకుపోడానికి దారి తీసింది. పైగా ఆర్థిక వ్యవస్థ పుంజుకున్నది కూడా ఏమీ లేదు. మొత్తానికి ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రం తీవ్రమైన ఆర్థిక వత్తిడికి లోనవుతున్నాయి. ఇది మోడీ ప్రభుత్వ పుణ్యమే.

(స్వేచ్ఛానువాదం)

సమస్య

ఉచిత ఆహార ధాన్యాల పథకం - ఒక పరిశీలన

మన జనాల్లో రెండు పూటలా తిండి తినేందుకు అవసరమైన వాటిని కొనుగోలు చేసే శక్తి ఎందరికి ఉంది? నిజానికి అలాంటి శక్తే ఉంటే పిల్లలు, మహిళల్లో రక్తహీనత ఎందుకు ఉన్నట్లు ? ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల మధ్య వయసులో ఉన్న పిల్లల్లో రక్తహీనత ఉన్నవారు 2015-16తో పోలిస్తే 2019-21 కాలంలో 58.6 నుంచి 67.1 శాతానికి పెరిగినట్లు 2022 ఆగస్టు 5న కేంద్ర ఆరోగ్య మంత్రి మాండవీయ పార్లమెంటులో ప్రకటించారు. ఇది మన ప్రభుత్వ సర్వే ప్రకారమే తేలింది. దీనికి కారణం ఏమిటి? మెజారిటీ రాష్ట్రాల్లో రెండు ఇంజన్ల సర్కార్లే ఉన్నాయి.

ఎం. కోటేశ్వరరావు

కరోనా సాయం పేరుతో 2020 నుంచి 2022 డిసెంబరు వరకు ఉచితంగా ఆహార ధాన్యాలు ఇచ్చే పథకం ముగిసింది. దాన్ని 2023 ఆఖరు వరకు పొడిగించాలని తాజాగా కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించింది. ఇది 2024 ప్రారంభంలో జరిగే లోక్‌సభ ఎన్నికల కోసమని ఎవరైనా అంటే అవునో కాదో ఎవరికి వారు నిర్ణయించుకోవచ్చు.

ఈ పథకం గురించి గతంలో బిజెపి ఏం చెప్పింది, ఇప్పుడు ఎలా ప్రచారం చేసుకుంటోంది? 2013లో నాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని తెచ్చేందుకు ఆర్డినెన్స్ జారీ చేసింది. పార్లమెంటు సమావేశాలకు ముందు అదెందుకు అని నాడు ప్రతిపక్ష బిజెపి ప్రశ్నించింది. దాని మీద పార్లమెంటు చర్చలో బిజెపి నేత మురళీ మనోహర్ జోషి ఆ బిల్లు ఆహారం కోసం కాదు, కాంగ్రెస్ ఓట్ల భద్రత కోసం తెచ్చిందని సెలవిచ్చారు. ఇక బిజెపి మాజీ కేంద్ర మంత్రి శాంతకుమార్ పార్టీ అంతరంగాన్ని వెల్లడిస్తూ బహిరంగంగా చెప్పిన అంశాల మీద (2015 జనవరి 23న ఇచ్చిన వార్తకు) టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక పెట్టిన శీర్షిక "జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని బిజెపి వ్యతిరేకించిందని చెప్పిన ఆహార శాఖ మాజీ మంత్రి శాంత కుమార్". శాంత కుమార్ (88) బిజెపిలో వెనుకటి తరానికి చెందిన వారు. అలాంటి వారిలో కొంత మంది పార్టీ ఏదైనా కొన్ని సందర్భాలలో సూటిగా మాట్లాడతారు. ఆహార భద్రతా చట్టాన్ని ప్రారంభం నుంచీ బిజెపి వ్యతిరేకించినప్పటికీ ఎన్నికల ముందు జనంలో చెడుగా చూపే అవకాశం ఉన్నందున సమర్థించినట్లు చెప్పారు. పార్లమెంటులో చర్చకు వచ్చినపుడు 67 శాతం మందిని ఆ చట్టపరిధిలోకి తేవటం చాలా ఎక్కువని చాలా మంది భావించారు, ఎన్నికలే గనుక లేకపోతే అదే చెప్పేవారు. ఎలాగూ తమ ప్రభుత్వం వస్తుందని, దాన్ని సవరిస్తాం గనుక మేము కూడా ఆమోదించామన్నారు. ఇక నరేంద్ర మోడీ గుజరాత్ సిఎంగా కేంద్రానికి ప్రతిపాదిత ఆ బిల్లు మీద ఒక లేఖ రాశారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఇచ్చే ఆహార ధాన్యాలను నెలకు 35 నుంచి 25 కిలోలకు తగ్గించటం ఏమిటని మండిపడుతూ భద్రత సంగతి సరే...ఆ మొత్తంతో అవసరమైన క్యాలరీల శక్తిని ఎలా సమకూర్చు కోగలరని ప్రశ్నిస్తూ...ఆ బిల్లు ఒక మనిషికి రెండు పూటలా తిండికి హామీ ఇవ్వటం లేదన్నారు. నిజంగా ఎంత చక్కగా చెప్పారు. చిత్రం ఏమిటంటే ఆ తరువాత మూడోసారి లోక్‌సభ ఎన్నికలకు పోతున్నప్పటికీ సరఫరాను ఒక్క కిలో కూడా పెంచలేదు.

ప్రపంచ ఆకలి సూచికలో మన దేశ స్థానం పడిపోతున్నది తప్ప మెరుగుపడటం లేదు. 2022లో అంతకు ముందున్న 101 నుంచి 107కు దిగజారింది. మదింపు సరిగా జరగటం లేదని ప్రతిసారీ బిజెపి, కేంద్ర ప్రభుత్వం కూడా చెబుతున్నది. దాని సంగతి పక్కన పెడితే ప్రపంచ సంస్థలు మన సూచికను పెంచే వరకు లేదా అసలు అన్నార్తులు లేరు అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే వరకు ఉచితంగా ఆహార ధాన్యాలను ఇవ్వాల్సి ఉంటుంది. అంత మాత్రాన బిజెపి రాజకీయాన్ని జనం దృష్టికి తేకుండా ఉండాల్సిన అవసరం లేదు. తాజాగా కేంద్ర ఆహార మంత్రి పియూష్ గోయల్ తమ ప్రధాని చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ఏడాది పాటు 81.35 కోట్ల మందికి ఉచితంగా ఆహార పంపిణీ జరపనున్నట్లు జేజేలు పలికారు. ఈ పథకాన్ని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి అమలు జరపాలి. 2014 నుంచి మూడేళ్ల వరకు అమలు జరపాలని 2013లో నిర్ణయించారు. తరువాత అవసరాన్ని బట్టి అమలు చేస్తున్నారు. లేక పాలక పార్టీకి ఓట్ల కోసం ప్రజల సొమ్ముతో అర్హత లేని వారికి కూడా ఇస్తున్నారా? సమాధానం చెప్పేవారెవరు? పరిస్థితి ఇలా ఉంటే పేదలకు అనుచితంగా ఉచితాలను ఇస్తున్నారని, గుజరాత్‌లో అలాంటి పథకాలు, ప్రలోభాలను తిరస్కరించారని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. ఇది నిజమేనా ?

ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏఓ) 2020లో వేసిన అంచనా ప్రకారం మన దేశంలో తీవ్ర ఆహార కొరతతో 22 కోట్ల మంది, ఒక మోస్తరు నుంచి తీవ్రంగా ఉన్న వారు 62 కోట్ల మంది ఉన్నట్లు పేర్కొన్నది. ప్రపంచానికి ఆహార ఎగుమతులు చేస్తున్న మన దేశంలో ఆకలి ఏమిటని కొందరు అడుగుతారు. లేదని నమ్మించ చూస్తారు. ఆఫ్రికాలో వజ్రాలు, బంగారు గనులున్నా అక్కడ ఎంత మంది చేతిలో అవి ఉన్నాయి ? అలాగే మన జనాల్లో రెండు పూటలా తిండి తినేందుకు అవసరమైన వాటిని కొనుగోలు చేసే శక్తి ఎందరికి ఉంది? నిజానికి అలాంటి శక్తే ఉంటే పిల్లలు, మహిళల్లో రక్తహీనత ఎందుకు ఉన్నట్లు ? ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల మధ్య వయసులో ఉన్న పిల్లల్లో రక్తహీనత ఉన్నవారు 2015-16తో పోలిస్తే 2019-21 కాలంలో 58.6 నుంచి 67.1 శాతానికి పెరిగినట్లు 2022 ఆగస్టు 5న కేంద్ర ఆరోగ్య మంత్రి మాండవీయ పార్లమెంటులో ప్రకటించారు. ఇది మన ప్రభుత్వ సర్వే ప్రకారమే తేలింది. దీనికి కారణం ఏమిటి? మెజారిటీ రాష్ట్రాల్లో రెండు ఇంజన్ల సర్కార్లే ఉన్నాయి. గుజరాత్‌లో పరిస్థితి మరీ దారుణం. జాతీయ సగటు కంటే ఎక్కువగా గడచిన ఐదు సంవత్సరాల్లో పిల్లల్లో రక్తహీనత 62.6 నుంచి 79.7 శాతానికి పెరిగింది, తీవ్ర పరిస్థితిలో ఉన్నవారు 1.7 నుంచి 3.1 శాతానికి పెరిగారు. పిల్లలే కాదు. స్త్రీ, పురుషులందరిలో రక్తహీనత పెరిగింది. ప్రతివారం పండ్లు తీసుకొనే వారు దేశంలో సగటున 56.1 శాతం ఉంటే అభివృద్ధి చెందిన గుజరాత్‌లో 39.8 శాతమే (2022 మే 23 టైమ్స్ ఆఫ్ ఇండియా). దీనికి ఏమంటారు? జాతీయ వినియోగ ఖర్చు గురించి 2017-18 సర్వే వివరాలను మోడీ ప్రభుత్వం తొక్కి పెట్టింది. తరువాత అసలు సర్వే ఊసే లేదు.

రెండు ఇంజన్ల బిజెపి పాలిత రాష్ట్రాలు, సంక్షేమ పథకాల అమలు గురించి గొప్పలు చెప్పుకుంటున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనూ పరిస్థితి దారుణంగా ఉంది. ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019-21 ప్రకారం చూసినా కేరళలో పరిస్థితి మెరుగ్గా ఉంది. నాలుగవ సర్వేతో పోలిస్తే ఐదవ సర్వేలో దేశంలో దేశం మొత్తంలో రక్తహీనత సమస్య పెరిగింది.

ఇక 2022 సామాజిక ప్రగతి సూచికను చూస్తే బిజెపి రెండు ఇంజన్ల ప్రభుత్వాల వైఫల్యం గురించి చెప్పుకుంటే సిగ్గుచేటు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సూచికలను చూస్తే 36కు గాను బిజెపి ఏలుబడిలోని అసోం 34, మధ్యప్రదేశ్ 33, ఉత్తర ప్రదేశ్ 31, గుజరాత్ 22, హర్యానా 21, వైసిపి పాలనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ 23, తెలంగాణ 26వ స్థానంలో ఉంది. తమిళనాడు, కేరళ 6,9 స్థానాల్లో ఉన్నాయి. తొలి ఐదు స్థానాల్లో పుదుచ్చేరి, లక్షద్వీప్, గోవా, సిక్కిం, మణిపూర్ ఉన్నాయి.

ఉచితాల గురించి ఆర్‌బిఐ విడుదల చేసిన ఒక నివేదికలో 2022-23 బడ్జెట్లలో కేరళలో సున్నా కేటాయింపులు వున్నట్లు పేర్కొన్నది. తొలి రెండు స్థానాల్లో పంజాబ్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం 2022 మార్చి ఆఖరుకు మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలలో పురుష వ్యవసాయ కార్మికులకు అతి తక్కువగా రోజువారీ సగటు వేతనం వరుసగా...రూ.217.8, 220.3 చొప్పున ఉండగా...కేరళలో రూ.726.8 ఉంది. నిర్మాణ రంగంలో రూ.837.7 కాగా గుజరాత్‌లో రూ.373 ఇస్తున్నారు. దేశ కార్మిక శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయేతర పనులకు 2020-21లో సగటు వేతనం రూ.315.3 కాగా ఆంధ్రప్రదేశ్‌లో రూ.305.3 ఉండగా కేరళలో అది రూ.677.6 ఉంది. అందుకే అంటారు, జనాలకు చేపలను తెచ్చి పెట్టటం ఉచితం. అదే చేపలను పట్టటం నేర్పితే సాధికారత. ఏడాదికి వంద రోజులు సగటున పని దొరికిందనుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో రూ.30,530 రాబడి ఉంటుంది. అదే కేరళలో రూ.67,776 వస్తుంది. అందుకే అక్కడ ఉచితాలతో పని లేదు.

దేశమంటే అదానీ, అంబానీలు కాదు. మనుషులు అన్నపుడు...గుజరాత్‌లో మనుష లెందుకు అంతగా అధ్వాన్న జీవితం గడుపుతున్నారో వేరే చెప్పాలా? కనికట్టుతో గుజరాత్‌లో అంతా బాగుంది..అంతా బాగుంది.. అని నరేంద్ర మోడీ గారడీ చేస్తే కుదరదు. తన పాలన వైఫల్యాలు దాస్తే దాగేవి కాదు. ★

కవిత్వం

ప్రశ్న చావదు

భూకబ్జా బకాసురుడా
ప్రజా ఖజానా లూటీ ఘాతకుడా..
విద్య, వైద్యం, ఉపాధి వ్యాపార కుబేరుడా
సంక్షేమ వారసుడా..సంక్షోభకుడా..
దేశ పాలకుడా..! దళారీ పాలకూడా ..!
పీడకుడా..!
ప్రశ్నించటమే నేరమా.!?
అడగటమే అన్యాయమా..!?
వ్యతిరేకించటమే శాపమా..?
హక్కులను అడిగితే
ఉక్కు పాదంతో అణిచివేసిన
ఉద్యమిస్తే లాఠీ ఝుళిపించిన
స్వేచ్ఛను కోరితే అరెస్టు చేసిన
అప్రజాస్వామిక విధానాన్ని
ఎదిరించి నిలబడితే బందుక గురిపెట్టిన..
అవినీతి, అక్రమాలు ఎన్నాళ్ళు
ఎన్నేళ్ళని నినదిస్తే బంధించిన..
దౌర్జన్యాన్ని ధిక్కరిస్తే..ఉన్మాదంపై
గొంతు విప్పితే ఉరితాడు బిగించిన
తిరగబడ్డ నాయకులను తొక్కేసినా..
ప్రశ్నించటం ఆగదు!..ప్రశ్న చావదు!
మానవ మేధస్సులో ప్రశ్న
మళ్ళీ జనిస్తుంది.
ప్రజల ఆక్రోశం తరాలు గడిచిన
ఎగిసిపడే కెరటంలా ప్రశ్న జ్వలిస్తుంది.
నిరంకుశ పాలనా వ్యవస్థను దహించి
వేస్తుంది..!
ప్రశ్న ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి
నూతన ప్రజాస్వామ్యక వ్యవస్థకు
పురుడు పోస్తూ..! స్వేచ్ఛను అన్వేషిస్తూ.!
సమ సమాజ స్థాపన సాధన కోసం
ఎర్ర బావుటాలా.. స్వేచ్ఛ ప్రశ్నే
శ్రమిస్తుంది..!
శ్రామిక రాజ్యానికి జీవం పోస్తుంది.
ప్రశ్నించటం ఆగదు!..ప్రశ్న చావదు!

- ఎస్. కె. బాజీ సైదా,
సెల్ : 8897282981

ఎయిమ్స్‌లో నిర్మలా సీతారామన్ చేరిక

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అస్వస్థతకు గురయ్యారు. వైరల్ ఫీవర్ లక్షణాలతో బాధపడుతున్న ఆమె సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఆస్పత్రిలోని ఓ ప్రైవేటు వార్డులో చేరినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని, సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నాయి.

రష్యా ఎయిర్‌ఫీల్డ్‌పై ఉక్రెయిన్ దాడి

- ముగ్గురు మృతి

మాస్కో : రష్యాలోని సరతొవ్ ప్రాంతంలో ఎంగెల్స్ వైమానిక క్షేత్రంపై ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి జరిపిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. అత్యంత తక్కువ ఎత్తులో ప్రయాణించే ఈ యుఎవి క్షిపణిని తమ వైమానిక రక్షణ వర్గాలు కూల్చి వేశాయని, పైనుంచి పడిన శిథిలాల వల్ల ముగ్గురు ఉద్యోగులు మరణించారని తెలిపింది.

జాలి, దయ కాదు... హక్కులు అమలు చేయండి

- ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో వికలాంగుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హక్కుల పరిరక్షణకు, చట్టాలను పూర్తిస్థాయిలో అమలుకు వికలాంగ సోదరులు నినదించారు. ఎన్‌పిఆర్‌డి జాతీయ మహాసభ ప్రారంభం సందర్భంగా దేశంలోని పలు ప్రాంతాలతో పాటు తెలంగాణ నలుమూలల నుంచి తరలివచ్చిన వికలాంగులు ప్ల కార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ సోమవారం ఇందిరాపార్కు వద్ద భారీ ప్రదర్శన నిర్వహించారు. "జాలి, దయ, కరుణ మాకొద్దు... మా హక్కులు మాకు కావాలి, వియ్ వాంట్ జస్టిస్.., మోడీ ప్రభుత్వమా..వికలాంగులపై నిర్లక్ష్యమా?" అంటూ వికలాంగులు చేసిన నినాదాలతో ధర్నాచౌక్ ప్రాంతం మార్మోగింది. వారికి సంఘీభావంగా పలు ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎన్‌పిఆర్‌డి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య మాట్లాడుతూ ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్ రూ. పది వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బధిరులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక ఉపాధ్యాయలను ఎందుకు నియమించడం లేదని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు, రైల్వే, ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. హెలెన్ కిల్లర్ విద్యా సంస్థల చైర్మన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. వికలాంగుల రక్షణ కోసం 2016లో వచ్చిన చట్టం పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదన్నారు. వికలాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నతనంలోనే వికలాంగత్వాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. పుట్టినవెంటనే పిల్లలకు పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగులకు ఇచ్చే పెన్షన్ రూ. మూడు వెలు సరిపోవడం లేదని, వారికి నాణ్యమైన విద్య అందిస్తే వారే పది మందికి ఉపాధి ఇస్తారని తెలిపారు. చెవిటి, మూగ పిల్లలకు సరైన సమయంలో విద్యను అందించాలని, తల్లిదండ్రుల ధోరణిలోనూ మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి జాతీయ ఉపాధ్యక్షులు ఝూన్సీరాణి, కేంద్ర కమిటీ సభ్యులు సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తున్న వికలాంగులు

సిరియాలో ఆత్మాహుతి దాడి

- ఆరుగురు సైనికులు మృతి

బీరుట్ : సిరియాలోని రక్కా ప్రాంతంలో సోమవారం జరిగిన ఇస్లామిక్ స్టేట్ ఆత్మాహుతి దాడిలో ఆరుగురు సైనికులు మృతి చెందారు. ఈ దాడిలో ఒక ఆత్మాహుతి బాంబర్ మరణించగా, మరొకరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కుర్దిష్ నేతృత్వంలోని ఒక భద్రతా దళంపై ఈ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. సిరియాలో 2014 వరకూ ఇస్లామిక్ స్టేట్ బలంగా ఉండేది. సిరియాలో అనేక భూభాగాలను స్వాధీనం చేసుకుంది. 2019 నుంచి ఇస్లామిక్ స్టేట్ ప్రభావం తగ్గుతూ వస్తోంది. దీంతో ఈ తరువాత నుంచి గెరిల్లా, ఆత్మాహుతి తరహా దాడులకు ఇస్లామిక్ స్టేట్ పాల్పడుతోంది. జనవరిలో ఈశాన్య సిరియాలోని హసాకా పట్టణంలోని జైలుపై ఇస్లామిక్ స్టేట్ జరిపిన దాడిలో దాదాపు 500 మంది మరణించారు.

ICICI Home Finance
కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: 2అంతస్తు, 40-10129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమతా గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యురీటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్దతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహా రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	లక్ష్మి నంద్యాల (రుణగ్రహీత) నరసింహారావు నంద్యాల (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం. LHVJW00001283319	డో.నం.12-119 వద్ద, ఫ్లాట్ నం.ఎఫ్‌ఎఫ్-1 1వ అంతస్తు, సాయి తేజశ్వని నిలయం, శివార్ అమరాజు వీధి, హనుమాన్ నగర్, రామవరప్పాడు, విజయవాడ-521108	Rs. 34,19,079/- 16th Dec, 2022	Rs. 16,68,000/- / Rs. 1,66,800/-	20th Jan, 2023 11:00 AM-03:00 PM	25th Jan, 2023 02:00PM-03:00PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 24 జనవరి, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 24 జనవరి, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 24 జనవరి, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి తూర్పు గోదావరి వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
ఆధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 27 డిసెంబర్, 2022,
ప్రదేశం: విజయవాడ.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రాజ్‌ఘాట్‌లోని మహాత్మా గాంధీ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్‌గాంధీ

గాంధీ, మాజీ ప్రధానులకు రాహుల్ నివాళి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహాత్మా గాంధీతో పాటు మాజీ ప్రధానులు, ఇతర ప్రముఖులకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నివాళులర్పించారు. సోమవారం ఉదయం రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి, శాంతి వన్ వద్ద జవహర్‌లాల్ నెహ్రూకి, విజయ్ ఘాట్ వద్ద లాల్ బహదూర్ శాస్త్రికి, శక్తి స్థల్ వద్ద ఇందిరా గాంధీకి, వీర్ భూమి వద్ద రాజీవ్ గాంధీకి, స్మృతి స్థల్ వద్ద వాజ్‌పేయి, కిసాన్ ఘాట్ వద్ద చరణ్ సింగ్, సమత స్థల్ వద్ద జగ్జీవన్‌రామ్ సమాధుల వద్ద నివాళులర్పించారు. ఐదు డిగ్రీల తీవ్రమైన చలిలో కేవలం టీ-షర్టు, ప్యాంటుతో ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు చలిని తట్టుకోవడంపై మీడియా అడిగిన ప్రశ్నలకు రాహుల్ గాంధీ స్పందిస్తూ "చలిగా అనిపించడం లేదా! అని నన్ను అడుగుతూనే ఉన్నారు. కానీ, రైతు, కార్మికుడు, పేద పిల్లలను ఈ ప్రశ్న ఎందుకు అడగరు" అని బదులిచ్చారు. "నేను 2,800 కిలోమీటర్లు నడిచాను, కానీ అది పెద్ద విషయం కాదని నేను నమ్ముతున్నాను. రైతులు, వ్యవసాయ కూలీలు, ఫ్యాక్టరీ కార్మికులు ప్రతిరోజూ చాలా నడుస్తారు. నిజానికి భారతదేశం మొత్తం" అని అన్నారు.

పదేళ్లలో 690సార్లు ఇంటర్‌నెట్ షట్‌డౌన్‌లు!

- గతేడాదే 101 సార్లు
- బాగా దెబ్బతిన్న కాశ్మీర్
- ఎస్‌ఎఫ్‌ఎల్‌సి నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ : గత దశాబ్ద కాలంలో దేశవ్యాప్తంగా ఇంటర్‌నెట్ షట్‌డౌన్‌ల సంఖ్య విపరీతంగా 690కి పెరిగింది. వీటిలో గతేడాదిలోనే 101 సార్లు మూతపడ్డాయి. ఇప్పటివరకు ఈ ఏడాది 75 సార్లు షట్‌డౌన్లు విధించినట్లు సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్ (ఎస్‌ఎఫ్‌ఎల్‌సి) తెలిపింది. దాతల విరాళాలతో కొనసాగే న్యాయపరమైన సేవల సంస్థ అయిన ఎస్‌ఎఫ్‌ఎల్‌సిలో లాయర్లు, విధాన విశ్లేషకులు, సాంకేతిక నిపుణులు, విద్యార్థులు ఉంటారు. డిజిటల్ ప్రపంచ స్వేచ్ఛను కాపాడేందుకు ఈ సంస్థ పనిచేస్తూ ఉంటుంది. "లెట్ ది నెట్‌వర్క్ : ఇంటర్‌నెట్ షట్‌డౌన్స్ ఇన్ ఇండియా 2022" పేరుతో ఎస్‌ఎఫ్‌ఎల్‌ఇసి ఒక నివేదిక వెలువరించింది. పరీక్షల్లో మోసానికి పాల్పడకుండా నివారించడం నుంచి మతోన్మాద ఉద్రిక్తతలు, తీవ్రవాదం వరకు పలు కారణాలను పేర్కొంటూ ఈ ఏడాది 75సార్లు ఇంటర్‌నెట్‌ను షట్ డౌన్ చేసినట్లు ఆ నివేదిక పేర్కొంది. ఇలా ఇంటర్‌నెట్ షట్‌డౌన్‌లు జరగడం వల్ల కలిగే ప్రభావాన్ని మానవ హక్కులు, ఆర్థిక కోణం నుంచి విశ్లేషించింది. వీటివల్ల విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి మౌలిక నిత్యావసర సేవలు ఎలా దెబ్బతింటాయో పేర్కొంది. ఇందుకోసం ఇంటర్‌నెట్ షట్‌డౌన్ ట్రాకర్ (ఐఎస్‌టి)ని ఉపయోగించింది. ఐక్యరాజ్య సమితికి చెందిన ఆర్థిక, సామాజిక మండలితో ప్రత్యేక సంప్రదింపుల హోదాను ఎస్‌ఎఫ్‌ఎల్ఇ డాట్ ఇన్ పొందింది. 2012 నుండి ప్రతిసారి ఇంటర్‌నెట్‌ను షట్‌డౌన్ చేసిన సందర్భాన్ని ఐఎస్‌టి గుర్తించింది. జనవరి 26న జమ్ము కాశ్మీర్‌లో తొలిసారిగా షట్‌డౌన్ విధించారని పేర్కొంది. మొత్తంగా అన్ని ఖసమయాల్లో 18మాసాలకు పైన కాశ్మీర్‌లో ఇంటర్‌నెట్ మూతపడింది. దీనివల్ల ఆర్థికంగా బాగా నష్టం వాటిల్లింది. కొన్ని కేసుల్లో కీలకమైన పరీక్షలను విద్యార్థులు రాయలేకపోయారు. కరోనా సమయంలో ఆన్‌లైన్ తరగతులే దిక్కవడంతో ఇంటర్‌నెట్‌ను షట్‌డౌన్ చేయడం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది విద్యా రంగమే కావడం గమనార్హం.

ICICI Home Finance
కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: 2అంతస్తు, 40-10129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమతా గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యురీటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్దతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహా రుణగ్రహీతలు/హామీదారులు/ చట్టబద్ద వారసులు. లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్థి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	కెవిఎస్‌ఎస్‌ఎస్ ప్రసాద్ (రుణగ్రహీత) కె. ధరణి (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం. LHVJW00001327445	కొత్త డో.నెం. 23-23-19, పాత డో.నెం. 23-23-19ఎ, కొత్త మూల్యాంకనం నెం. 125779, ఆర్.ఎస్.నెం. 118/3, మున్సిపల్ వార్డు నెం. 47, సత్యనారాయణపురం, విజయవాడ్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, కృష్ణాజిల్లా-520011.	Rs. 46,57,268/- 16th Dec, 2022	Rs. 32,09, 790/- / Rs. 3,20, 979/-	10th Jan, 2023 11:00 AM-03:00 PM	12th Jan, 2023 02:00 PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 11 జనవరి, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010 లేదా 11 జనవరి, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే ఆప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010 లేదా 11 జనవరి, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి విజయవాడ వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
ఆధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 27 డిసెంబర్, 2022,
ప్రదేశం: కృష్ణ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ప్రాణ రక్షణే కీలకం

- కోవిడ్ నియంత్రణకు అత్యవసర చర్యలు తీసుకోవాలని జిన్‌పింగ్ ఆదేశాలు
- మహమ్మారి లెక్కలు నిలిపివేస్తున్నట్లు బ్రిటన్ ప్రకటన

బీజింగ్ : కోవిడ్ నుంచి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని చైనా అధ్యక్షుడు సి జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు. జీరో కోవిడ్ విధానాన్ని సడలించిన తర్వాత ఈ నెల్లో ఒక్కసారిగా కేసులు పెరుగుతున్నాయి. రాబోయే కొద్ది మాసాల్లో దాదాపు 10లక్షల మంది కోవిడ్ కారణంగా మరణించవచ్చని అధ్యయనాలు అంచనాలు వేస్తున్నాయి. ప్రస్తుతం కేసులు పెరిగిన వేళ ఔషధాలకు తీవ్రంగా కొరత ఏర్పడుతోంది. వృద్ధులైన రోగులు, పైగా వ్యాక్సినేషన్ పూర్తిగా జరగని వారు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో అత్యవసర వైద్య సదుపాయాలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రస్తుతం చైనాలో కోవిడ్ నివారణ, నియంత్రణలు కొత్త పరిస్థితులను, కర్తవ్యాలను ఎదుర్కొంటున్నాయని జిన్‌పింగ్ పేర్కొన్నట్లు ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ సిసిటివి తెలిపింది. దేశభక్తియుతమైన ఆరోగ్య ప్రచారాన్ని మరింతగా చేయాలని జిన్‌పింగ్ అన్నారు.

చైనాలో కొత్తగా ఫీవర్ క్లినిక్‌లు!

చైనాలో కోవిడ్ కేసులు పెరుగుతుండటంతో, ఫీవర్ క్లినిక్‌లను చాలాచోట్ల కొత్తగా తెరుస్తున్నారు. ముఖ్యంగా చిన్న పట్టణాలు, నగరాల్లో స్థానిక వైద్య వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచేందుకు గానూ వీటిని ప్రారంభిస్తున్నారు. వాణిజ్య ప్రాంతాల్లో ఇతర బహిరంగ స్థలాల్లో కన్సల్టేషన్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. జ్వరంతో బాధపడే రోగులకు మౌలిక మందులు ఇక్కడ ఇస్తారు. వాస్తవానికి, ఈ క్లినిక్‌లో చాలావాటిని న్యూక్లిక్ ఆసిడ్ టెస్టింగ్ బూత్‌లుగా మార్చారు. పెరుగుతున్న కోవిడ్ రోగులకు సహాయకరంగా వుండేలా చైనా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇవి కొన్ని. కోవిడ్‌కు తప్పనిసరి పరీక్షలను పెంచిన తర్వాత న్యూక్లిక్ ఆసిడ్ టెస్టింగ్ బూత్‌లను బాగా పెంచారు. దక్షిణ చైనాలోని గుయాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో రాపింగ్ కౌంటీలో మొత్తంగా 520 ఫీవర్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. తమకు లక్షణాలు కనిపించగానే స్థానికులు ఇక్కడకు వెళ్లి చికిత్స తీసుకోవచ్చు. గ్రామీణుల భద్రత కోసం మొట్టమొదటి చర్యగా కిందిస్థాయిల్లో వైద్య సేవలను అందిస్తున్నామని షేయాంగ్ కౌంటీ అధికార వెబ్‌సైట్ పేర్కొంది. మొదటి వేవ్‌లో ఇన్ఫెక్షన్ బాగా ఎక్కువగా వున్నప్పుడు ఇటువంటి చర్యల ద్వారా జ్వర బాధితులకు పటిష్టంగా వైద్య రక్షణ కల్పించడం వల్ల ప్రయోజనం కనిపించిందని పేర్కొంది. ఇటీవల కాలంలో జ్వర బాధితులు ఎక్కువ కావడంతో అనేక నగరాలు ఈ క్లినిక్‌ల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయి.

మతం మారిన దళితులకు ఎస్‌సి హోదాపై కమిషన్ ఏర్పాటును సవాలు చేస్తూ సుప్రీంలో పిటిషన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

క్రైస్తవ లేదా ఇస్లామ్ మతంలోకి మారుతున్న దళితులకు షెడ్యూల్డ్ కుల హోదాను ఇవ్వడం సాధ్యమా? కాదా? అనే అంశాన్ని పరిశీలించేందుకు త్రిసభ్య విచారణా కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. పూణేలో నమోదైన సామాజిక, విద్యా ట్రస్టు ప్రగత్ పదివిధార్ సంఘటన కార్యదర్శి ప్రతాప్ బాబూరావు పండిట్ శుక్రవారం ఈ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తాను మహర్ కమ్యూనిటీకి చెందిన షెడ్యూల్ కుల క్రైస్తవుడినని చెప్పారు. విచారణా కమిషన్ కార్యకలాపాలను నిలుపుచేయాలని, కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను రద్దుచేయాలని ఆయన కోరారు. ఈ అంశంపై 1955 నుంచి అనేక కమిషన్లను కేంద్రం ఏర్పాటు చేసిందని, ఇతర మతాల్లోకి మారిన దళితులకు ఎస్‌సి హోదాను ఇవ్వాల్సిన అవసరం వుందని ఆ కమిషన్లన్నీ ప్రకటించాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కొత్త కమిషన్ నియామకమంటే, ఇదే అంశంపై ఈ కోర్టులో పెండింగ్‌లో వున్న పిటిషన్‌పై న్యాయం త్వరగా జరగకుండా అడ్డుకోవడమే అవుతుందని ఆ పిటిషన్ పేర్కొంది. వాస్తవిక లక్ష్యంతో లేదా వాస్తవిక సమాచారంతో ఈ కమిషన్ ఏర్పడలేదని, కేవలం కొన్ని అస్పష్టమైన ఆరోపణలు లేదా వినికిడి సాక్ష్యాలతో ఏర్పాటు చేశారని తెలిపింది. దళిత క్రైస్తవులు లేదా దళిత ముస్లిములకు ఎస్‌సి హోదా ఇవ్వాలనే పిటిషనర్ వైఖరిని ఇప్పటివరకు నిర్వహించిన అధ్యయనాలు, ప్రస్తుతమున్న కమిషన్ల నివేదికలు బలపరుస్తున్నాయని ఆ పిటిషన్ వాదించింది.

నేపాల్ ప్రధానిగా ప్రచండ ప్రమాణం

ఖాట్మండు : నేపాల్ ప్రధానిగా మూడోసారి పుష్ప కమల్ దహాల్ 'ప్రచండ' సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సిపిఎన్-మావోయిస్టు సెంటర్ ఛైర్మన్ ప్రచండ కొత్త ప్రధానిగా ఆదివారం నియమితులయ్యారు. 275 మంది సభ్యులు గల ప్రతినిధుల సభలో తనకు 169మంది సభ్యుల మద్దతు వుందని పేర్కొంటూ అధ్యక్షురాలు వైద్య దేవి భండారికి లేఖను అందజేసిన తర్వాత ప్రధానిగా ఆయన నియామకం జరిగింది. శీతల్ నివాస్ వద్ద అధికారికంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలు భండారీ ఆయన చేత ప్రమాణం చేయించారు. కొత్త సంకీర్ణ ప్రభుత్వంలోని ముగ్గురు డిప్యూటీ మంత్రులు, ఇతర కేబినెట్ మంత్రులు కూడా ప్రమాణం చేశారు. నేపాలీ కాంగ్రెస్ నేతృత్వంలో ఎన్నికల ముందస్తు పొత్తు నుంచి బయటకు వచ్చి ప్రతిపక్ష నేత కె.పి.శర్మ ఓలితో ప్రచండ చేతులు కలిపిన మరుసటి రోజే ఈ నియామకం జరిగింది. ఓలి పార్టీకి చెందిన విష్ణు పాడల్‌కు ఆర్థిక మంత్రిత్వ శాఖ దక్కింది. అధిక మెజారిటీతో ప్రధానిగా నియమితులైనా, 30 రోజుల్లోగా దిగువ సభ విశ్వాసాన్ని ప్రచండ పొందాల్సి వుంటుంది.

సరిహద్దులో పాక్ డ్రోన్ స్వాధీనం

ఛండీగఢ్ : పాకిస్తాన్ నుంచి భారత్ వైపుగా వస్తున్న డ్రోన్‌ను పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్‌ఎఫ్) సిబ్బంది కూల్చివేసింది. ఆ తరువాత స్వాధీనం చేసుకుంది. అమృత్‌సర్ జిల్లాలోని రాజతల్ గ్రామం వద్ద ఒక పొలంలో ఆదివారం రాత్రి 7:40 గంటల సమయంలో డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బిఎస్‌ఎఫ్ అధికార ప్రతినిధి సోమవారం వెల్లడించారు. డ్రోన్ దొరికిన ప్రాంతంలో తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు.

హక్కుల పరిరక్షణకు విశాల ఐక్య పోరాటాలు

(మొదటిపేజీ తరువాయి)

ఖాళీగా ఉన్న వికలాంగుల కోటా పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. కార్పొరేట్లు, బడా వ్యాపారులకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పింఛను పెంచమంటే బీద అరుపులు అరుస్తోందని విమర్శించారు. వికలాంగుల జనాభాను తక్కువ చూపేలా కేంద్రం గందరగోళ లెక్కలు చెబుతోందన్నారు. వికలాంగుల శక్తి, సామర్థ్యాలను వెలికి తీయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం జాతీయ స్థాయిలో ఉద్యమ రూపకల్పనకు మహాసభ మార్గదర్శనం చేయనుందని తెలిపారు. ఎన్‌పిఆర్‌డి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ వికలాంగులకు ఐదు శాతం నిధులు ఖర్చు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం 0.0097 శాతం మాత్రమే ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వికలాంగులకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. వికలాంగ విద్యార్థులకు నష్టం చేసే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌పిఆర్‌డి జాతీయ ఉపాధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సమీకరించి హక్కులను పోరాటాల ద్వారా సాధించుకుంటామన్నారు.

లాలూపై అవినీతి కేసు మళ్లీ విచారణ

- మోడీ సర్కారు కక్షసాధింపు

న్యూఢిల్లీ : బీహర్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి నాయకులు లాలూ ప్రసాద్ యాదవ్‌పై అవినీతి కేసును సిబిఐ మళ్లీ విచారణ ప్రారంభించింది. 2021లో మూసి వేసిన కేసును సిబిఐ మళ్లీ విచారణ ప్రారంభించడం మోడీ సర్కారు కక్షసాధింపునకు నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. యుపిఎ ప్రభుత్వ పాలనలో రైల్వే శాఖ మంత్రిగా లాలూ ప్రసాద్ ఉన్న సమయంలో రైల్వే ప్రాజెక్టుల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించిన కేసు ఇది. ఈ కేసు విచారణను 2018లో ప్రారంభించిన సిబిఐ 2019లో దీనిని ముగించింది. బీహార్‌లో నితీశ్‌కుమార్‌కు చెందిన జెడియుతో ఆర్‌జెడి పొత్తుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల వ్యవధిలోనే సిబిఐ కేసును రీఓపెన్ చేయడం మరింత అనుమానాలకు తావిస్తోంది. నితీశ్‌కుమార్ అంతకుముందు బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance
నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై-400051
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబై-400059
శాఖా కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహరుణగ్రహీత/ (రుణఖాతా నెం)/చిరునామా	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	మున్నంగి సాయి రాం (రుణగ్రహీత) / LHGTR00001378256	డో.నం.16-24 ఫిరంగిపురం గ్రామ పంచాయతీ ఆర్‌సిఎమ్ చర్చి వెనుక వైపు 424/బి2సి గుంటూరు-522529. హద్దులు: ఉత్తరం: కె. శ్రీను యొక్క ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, తూర్పు: ఆర్. వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ బజార్. భౌతిక స్వాధీనతా తేది: 23-డిసెంబర్-2022	10-10-2022 Rs. 20,34,257/-	గుంటూరు బి
2.	మున్నంగి సాయి రాం (రుణగ్రహీత)/ LHGTR00001376772	డో.నం.16-24 ఫిరంగిపురం గ్రామ పంచాయతీ ఆర్‌సిఎమ్ చర్చి వెనుక వైపు 424/బి2సి గుంటూరు-522529. హద్దులు: ఉత్తరం: కె. శ్రీను యొక్క ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, తూర్పు: ఆర్. వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ బజార్. భౌతిక స్వాధీనతా తేది: 23-డిసెంబర్-2022	10-10-2022 Rs. 85,061/-	గుంటూరు బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరనాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 27 డిసెంబర్, 2022,
ప్రదేశం : గుంటూరు.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: 1వ అంతస్తు, 'దారె హౌజ్' నం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600001

ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.
దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు(లు) కాలమ్ (సి)లో దిగువ వివరించిన స్థిరాస్తు(లు) తనఖాపెట్టబడిన/ఛార్జ్‌చేయబడిన కాలమ్ (ఎ)లో చూచించబడినవి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు వసూలు చేయబడింది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా కాలమ్ (డి)లో వివరించిన విధంగా నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ తాకట్టు ఆస్తులు "ఎక్కడ ఉన్నాయో అక్కడే ", "ఏమి ఉన్నాయో వాటినే ", మరియు "ఏది ఉంటే అదే " పద్దతి లో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.:
రుణగ్రహీత/తనఖాదారు(లు)/చట్టపరమైన వారసులు, చట్టపరమైన ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియకపోయినా), కార్యనిర్వాహకు(లు), నిర్వాహకు(లు), సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినప్పటి నుండి) వారికి నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) కింద కాలమ్ (ఎ)లో సూచించబడిన కేస్ కావచ్చు.
ఈ-వేలం వివరణాత్మక నియమాలు మరియు షరతుల కోసం చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన వెబ్‌సైట్ https://www.cholamandalam.com & www.auctionfocus.in లింక్‌ను దయచేసి చూడండి.

	[A]	[B]	[C]	[D]	[E] & [F]	[G]
క్ర. సం.	లోన్ ఎకౌంట్ నం. రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ హామీదారు(లు) యొక్క పేర్లు	ఓ/ఎస్ కారణంగా రికవర్‌అయిన బకాయిలు(సెక్యూర్డ్ డెట్స్)	స్థిరాస్తి/సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరణ	స్వాధీనత రకం	రిజర్వు ధర (లో) ధరావత్తు మొత్తం (లో)	వేలం యొక్క తేది మరియు సమయం
1	లోన్ అగ్రిమెంట్ నం.: X0HLGUT00002472104 1. షేక్ గౌసీ, 18-18-37/బి, ముఫ్తి వీధి, చిన్న బజార్, గుంటూరు-522003 2. షేక్ సదియా షబ్నా, 18-18-37/బి, ముఫ్తి వీధి, చిన్న బజార్, గుంటూరు-522003	రూ. 33,54,622/- (ముప్పై మూడు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) 20.04.2021 నాటికి బకాయి.	గుంటూరు జిల్లా, తాడికొండ ఉపజిల్లా, తాడికొండ మండలం, లాం గ్రామ డో.నం.125, ఎసి. 0.87.3/4 సెంట్లు, లేదా విస్తీర్ణం 4247 చ.గజాలు. "శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ" హద్దులు: తూర్పు: గుంటూరు నుండి అమరావతి రోడ్డు 47; దక్షిణం: ఉమ్మనేని కృష్ణ కుమారి, మరియు ఇతరుల యొక్క ఆస్తి 125; మరలా కాన్సెల్లో ఉమ్మనేని కృష్ణకుమారి యొక్క ఆస్తి, తూర్పు: కుమార్ మరియు ఇతరులు 210; మరలా డో.నం.124 స్థలం, 322, దక్షిణం పడమర ఉమ్మనేని కృష్ణకుమారి మరియు ఇతరుల యొక్క ఆస్తి 254, ఉత్తరం: వి. సుధాకర రెడ్డికి చెందిన ఆస్తి 439. ఈ సరిహద్దుల పరిధిలో 4247 చ.గజాలు. లేదా సమానమైన 3551.04 చ.మీటర్లు. అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కవర్‌చేయబడిన పరిధిలో 43.7 చ.గజాలు. (లేదా) 36.53 చ.మీటర్లు. మరియు ఆర్‌సిసి షెడ్యూల్ అనుపాతంలో "శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ" అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.110 లో, 960 చ.అడుగుల టూ బెడ్‌రూం ఫ్లాట్ క్రింది విధంగా ఇవ్వబడిన నాలుగు సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లకేస్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.	భౌతిక	Rs.23,00,000/- ------------------ Rs.2,30,000/-	12.01.2023, మ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (ప్రతి ఒక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులు టెండర్ పత్రం యొక్క నిబంధనలు)

1. పరిశీలన తేది& సమయం: 09.01.2023న ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య
2. కనీస బిడ్ పెంపుదల మొత్తాలు: 10,000/-
3. ధరావత్తు మొత్తాలు దాఖలుచేయు తేది: 11.01.2023న సా॥5గం.ల వరకు.

రుణ ఒప్పందం పరంగా వర్తించే తదుపరి వడ్డీతో కలిపి, యాధృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి చెల్లింపు తేదీ వరకు చెల్లింపు మరియు/లేదా దాని అమలు అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా https://www.cholamandalam.com మరియు www.auctionfocus.in ఉద్దేశించిన బిడ్డర్లు శ్రీ. బి. గంగాధరం, మొబైల్: 8885615656, ఇ మెయిల్ ఐడి: gangadharamsr@chola.murugappa.com ద్వారా కూడా సంప్రదించవచ్చు.

తేదీ: 26.12.2022,
ప్రదేశం: గుంటూరు.

ఆధీకృత అధికారి,
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. తరపున

మీకోసం

వంటగదిలో ఉపయోగించే నాన్‌స్టిక్‌కు పొరపాటున మంట అంటుకుంటే దానిపై ఉప్పు చల్లితే ఆరిపోతుంది.

జీవన సౌరభం

కాలం విలువను గ్రహించని వాడు జీవితం విలువను అర్థం చేసుకోలేడు.

హెల్మెట్

రామాపురంలో రమేష్, గోపి అనే ఇద్దరు స్నేహితులు ఉన్నారు. రమేష్ తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కొడుకు. రమేష్ ఏది అడిగినా కాదనకుండా కొని ఇచ్చేవారు. కష్టం విలువ తెలియకుండా పెంచారు. రమేష్, గోపి పట్టణంలో డిగ్రీ చదువుతున్నారు.

గోపికి ఇద్దరు చెల్లెళ్లు. వారిది పేద కుటుంబం. చిన్నప్పటి నుంచీ అతని తల్లిదండ్రులు ఇంటి ఆర్థిక పరిస్థితులు తెలియజేస్తూ ఉండేవారు. కుటుంబ విలువల గురించి అన్ని సందర్భాల్లో చెప్పేవారు. గోపి కాలేజీకి ప్రతిరోజూ బస్సులో వెళ్తే, రమేష్ బైక్‌పై వెళ్ళేవాడు.

ఒకరోజు గోపి బస్సు కోసం ఎదురుచూస్తుండగా రమేష్ వచ్చాడు. బైక్‌పై కాలేజీకి వెళదామని పిలిచాడు. గోపి బైక్ పై వెనుక కూర్చున్నాడు. రమేష్ హెల్మెట్ పెట్టుకోకుండా ఉండటాన్ని గమనించి బండి దిగాడు. 'రమేష్ . హెల్మెట్ లేకుండా బైక్ ఎలా నడుపుతున్నావు?' అడిగాడు గోపి.

'పోలీసులకు దొరకకుండా నిన్ను కాలేజీకి తీసుకెళ్తాను. డోంట్ వర్రీ. నువ్వు బండి ఎక్కు' అన్నాడు రమేష్ .

'మన ప్రాణాలను కాపాడడానికి హెల్మెట్ ఉపయోగపడుతుంది. పోలీసుల కోసం కాదు. నువ్వు హెల్మెట్ పెట్టుకుంటేనే బండి ఎక్కుతా' అన్నాడు గోపి.

గోపి మాటలు వాస్తవమేననిపించింది రమేష్‌కు. బండిలో నుంచి హెల్మెట్ తీసి పెట్టుకున్నాడు. దాంతో గోపి సంతోషించి బండి ఎక్కాడు. 'బస్సులు లేనప్పుడే బైక్‌పై కాలేజీకి హెల్మెట్లు పెట్టుకుని వెళదాము!' అని గోపి చెప్పగా రమేష్ అలాగే అని తలూపాడు..

- పల్లె వైష్ణవి
9వ తరగతి,జక్కాపూర్, సిద్దిపేట జిల్లా.

వారు ఎవరు?

చిన్నారులూ, ఇక్కడ కొంతమంది పిల్లలు శాంటాక్లాజ్ వేషధారణలో ఉన్నారు. వీరిలో ఇద్దరు ఒకేలా ఉన్నారు. వారెవరో కనిపెట్టండి.

8-9 : జవాబు

నేను గీసిన బొమ్మ

- నగరంపల్లి చైతన్య,
3వ తరగతి,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
బోరివంక, కవిటి మండలం,
శ్రీకాకుళం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆరోగ్య శ్రద్ధ పెరిగింది.. ఆదాయ వృద్ధి తగ్గింది...

కరోనా నుంచి తేరుకుని కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన తర్వాత వ్యక్తిగతంగా ఆరోగ్యం గురించి ఆలోచన పెరిగింది. ప్రతి కుటుంబంలో ఎవరో ఒకరు కరోనా బారిన పడినట్లు సర్వేలు చెబుతున్నాయి. దాంతో అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తున్నారు. ' ఈ వైరస్‌ను ఎదుర్కోవాలంటే ఆరోగ్యంగా పుష్టిగా ఉండాలి. వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవాలి' ఆలోచనతో ప్రతి ఒక్కరూ గతంలో కన్నా ఇప్పుడు వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి పెట్టారు. వైరస్ భారిన పడిన వారూ ఆహార నియమాల్లో మార్పులు చేశారు. వ్యాయామం చేయడం రోజువారీ నియమంగా మార్చుకున్నారు. సేంద్రియ ఆహార పదార్థాలపై మక్కువ పెరిగింది. అయితే, ఈ శ్రద్ధకూ అవగాహనకూ తగ్గట్టుగా ఆదాయాలు పెరగలేదు. పైగా జీవన వ్యయం మరింత పెరిగింది.

పెరిగిన డ్రైఫుట్స్ అమ్మకాలు

రోగాల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవడంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంచుకునేందుకు డ్రై ఫుట్స్‌ను తినేందుకు చాలా మంది ఇష్టపడుతున్నారు. పోషక విలువలున్న బాదంపప్పు, కాజు, పిస్తా, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష, ఖర్జూర, జీడిపప్పు, అంజీర్, కటింగ్ పిస్తా, కివి, డ్రై పైనాపిల్, బాదం, కిస్మిస్‌లు కొనుగోళ్ళు పెరిగాయి. పట్టణాల్లో కొత్తగా కొన్ని డ్రైఫుట్స్ హోల్‌సేల్ షాపులు ప్రారంభమయ్యాయని రిటైల్ వర్తకులు చెబుతున్నారు. ఆన్‌లైన్ ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, అమెరికా వంటి దేశాల్లో పండుతున్న ఈ పండ్లను ఎక్కువ దిగుమతి చేసుకుంటున్నట్లు అంతర్జాతీయ మార్కెటింగ్ కమిటీ సభ్యులు వెల్లడించారు. 2021లో గ్లోబల్ డ్రై ఫ్రూట్స్ మార్కెట్ 2021లో 6.28 బిలియన్ల వ్యాపారం జరిగింది. 2028 నాటికి 8.30 బిలియన్లకు పెరుగుతుందని కమిటీ అంచనా వేసింది.

వ్యాయామ నియమాలు

కరోనా వైరస్ బారిన పడిన వారు కోలుకున్నా...తర్వాత వారిలో కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తున్నాయి. గుండె, ఊపిరితిత్తులు, జీర్ణవ్యవస్థ సమస్యలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారంతా లైఫ్‌స్టైల్ మార్చుకుంటున్నారు. తప్పనిసరిగా వ్యాయామ నియమాలు పాటిస్తున్నారు. రోజూ ఒకటి, రెండు కిలోమీటర్లు నడుస్తున్నారు. శ్వాసకు సంబంధించిన యోగాసనాలూ చేస్తున్నారు. ఈ సంవత్సరం యువత వ్యాయామశాల్లో చేరుతున్న సంఖ్య పెరిగిందని జిమ్ ట్రైనర్స్ అంటున్నారు. కుటుంబంలో క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితులు, యువతలో పెరిగిన నిరుద్యోగం కారణంగా మానసిక రుగ్మతులు పెరిగాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఒత్తిడి నుంచి బయటపడేందుకు సైక్లింగ్ చేయడం, ఏదొక క్రీడలో పాల్గొనటం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు. విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు సైతం ఉదయపు నడకకు ప్రాధాన్యం ఇవ్వడం పెరిగింది. పట్టణాల్లో 5కె, 8కె రన్ పోటీల్లో పాల్గొనే వారి సంఖ్య పెరిగిందని నిర్వాహకులు చెబుతున్నారు.

సేంద్రియ పంటకు జై

తీసుకునే ఆహారం పట్ల శ్రద్ధ బాగా పెరిగింది. రసాయన ఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తుల కన్నా సేంద్రియ ఎరువులతో పండించిన ధాన్యం కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. సేంద్రీయ ఎరువులతో పండిస్తున్న రాగులు, జొన్నలు, పెసలు, కొర్రలు, గోధుమలు వంటివి కొనుగోలు చేస్తున్నారు. ధర ఎక్కువైనా వీటిని తీసుకునేందుకు మక్కువ చూపుతున్నారు. వీటితో చేసిన పిండివంటలకూ మార్కెట్లో మంచి డిమాండ్ పలుకుతుంది. కరోనా మహమ్మారి ఉన్నప్పటికీ, భారతదేశ సేంద్రియ ఎగుమతులు కూడా పెరిగాయి. భారతదేశ సేంద్రియ ఎగుమతులు 2019-20తో పోలిస్తే దాదాపు 51 శాతం పెరిగాయి. వ్యవసాయంలో సేంద్రియ ఎగుమతి చేసే టాప్ 10 దేశాల్లో భారతదేశం ఒకటిగా ఉంది.

లాక్‌డౌన్‌తో ఉపాధి కోల్పోయిన కొంతమంది యువతీయువకులు పాడి, పౌల్ట్రీ, వ్యవసాయ రంగాలపై దృష్టి పెట్టారు. సేంద్రియ పద్ధతులు పాటిస్తూ వ్యవసాయం చేస్తున్నారు. భవిష్యత్తులో సేంద్రియ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందని అధ్యయనాలూ చెబుతున్నాయి.

మిద్దె మీద వ్యవసాయం

అలాగే, సొంతంగా కూరగాయలూ ఆకుకూరలూ పండించుకోవాలనే స్పృహ పెరిగింది. ఇళ్ల దగ్గర ఉంటున్న గృహిణులు ఉన్న కొద్ది పాటి స్థలంలోనే చిన్న చిన్న కూరగాయల మొక్కలు పెంచుతున్నారు. ఒకప్పుడు పూల మొక్కలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ఇప్పుడు చాలా మంది కూరగాయలు, ఆకుకూరల పెంపకానికి ఆసక్తి కనబరుస్తున్నారు. నగరవాసుల్లో ఈ తరహా మార్పు ఎక్కువగా వచ్చింది. వంటగదిలో రోజూ వచ్చే వేస్టేజితో కంపోస్టు ఎరువు తయారీ చేసి మొక్కలకు వేస్తున్నారు. టమోటా, వంకాయ, మిరప, దొండ, నేతి బీర, పొట్లకాయ, మునగ, చామగడ్డ వంటి కూరగాయలను పండిస్తున్నారు. కరివేపాకు, పుదీనా, తోట కూర, బచ్చలి, ఆకుకూరలతో పాటూ పళ్ల మొక్కలనూ పెంచుతున్నారు. ఔత్సాహికులకు ప్రోత్సహిస్తూ రైతుమిత్ర సంఘాలు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారానూ, క్షేత్ర స్థాయి అవగాహన సదస్సుల ద్వారానూ ప్రచారం కల్పిస్తూ సందేహాలకు నివృత్తి చేస్తూ సహకరించుకుంటున్నారు.

ట్రెండ్ 2022

ఆహారంలో మార్పులు

కళ్ల ముందే కుటుంబ సభ్యులను, సన్నిహితులను కోల్పోయిన నేపథ్యంలో తీసుకునే ఆహారంలో మార్పులు వచ్చాయి. కొవ్వును పెంచే నూనెను తగ్గించి తీసుకుంటున్నారు. ఆకుకూరలు, పాలు, గుడ్లు రోజూ వారి ఆహారంలో ఉండేలా మహిళలు జాగ్రత్తలు పాటిస్తున్నారు. పంచదార బదులు బెల్లం వాడకం పెరిగింది. సీజన్ వారిగా దొరికే పండ్లు కొనుగోలు చేస్తూ కుటుంబసభ్యుల ఆరోగ్యానికి శ్రద్ధ కనబరుస్తున్నారు. టీ, కాఫీ బదులుగా లెమన్ టీ, గ్రీన్ టీ తాగుతున్నారు.

అనుకోగానే వచ్చి వాలిపోవటానికి ఆరోగ్యం ఉచిత పదార్థం కాదు. ఆహారం, వ్యాయామం తదితర విషయాల్లో ఒక స్థిరమైన అలవాటు ఏర్పర్చుకోవాలి. దీనికి కొంత మేరకు శ్రద్ధ, అవగాహన సరిపోతాయి. ఇంకొంత మేర మార్పు ఆదాయం అవసరమవుతుంది. పోషకాహారం తీసుకోవాలంటే డబ్బు వెచ్చించాలి. కానీ, చాలా కుటుంబాలు సతమతం అవుతున్నది ఇక్కడే! గడిచిన మూడేళ్లలో పెరిగిన జీవన వ్యయం సగటు కుటుంబాలను అతలాకుతలం చేస్తోంది అన్నది కాదనలేని వాస్తవం.

మా చిరునామా
రంగవల్లి
ప్రజాశక్తి దినపత్రిక
ప్రజాశక్తి భవనం
అరవింద హై స్కూలు దగ్గర,
అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి - 522501, గుంటూరు జిల్లా.
మెయిల్ ఐడి :
jeevanapageps@gmail.com
వాట్సాప్ : 83329 25496

రంగవల్లి



బి పుష్పకుమారి,
మోపాడు కందురూరు మండలం, నెల్లూరుజిల్లా.
13 చుక్కలు 7 వచ్చేవరకు (మధ్య చుక్క)

సుకుమార్‌తో ప్రభాస్

తాజా సమాచారం ప్రకారం సుకుమార్, ప్రభాస్ కాంబోలో ఓ చిత్రం రానున్నట్లు తెలుస్తోంది. 2024 ప్రారంభంలో ఈ సినిమా పట్టాలెక్కే అవకాశం ఉంది. సుకుమార్ ఓ లైన్‌ను వినిపించగా అది ప్రభాస్‌కు నచ్చిందని సమాచారం. ఈ చిత్రానికి అభిషేక్ అగర్వాల్, వివేక్ అగ్నిహోత్రి నిర్మాతలుగా వ్యవహరిస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం సుకుమార్ 'పుష్ప: ది రూల్'ను తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయిన అనంతరం ప్రభాస్‌తో సినిమా చేయనున్నారు.

ఎన్‌టిఆర్ -30 విలన్ ఫైనల్

కొరటాల శివ రూపొందిస్తున్న ఎన్‌టిఆర్ 30 సినిమాలో విలన్‌గా బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌ను తీసుకున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా అలనాటి హీరోయిన్ శ్రీదేవి కూతురు జాన్వి కపూర్‌ను ఇప్పటికే ఫైనల్ చేశారు. సౌత్ సినిమా చేసేందుకు సైఫ్ ఆసక్తి కనబరచడంతో ఆయన్ని ఈ పాత్రకు ఓకే చేశారని సమాచారం. ఈ పాత్రలో డిఫరెంట్ విలన్‌గా కనిపిస్తారని అంటున్నారు. ఈ సినిమా 2022 సంక్రాంతికి ప్రారంభించనున్నట్లు సమాచారం. 2023 చివరినాటికి ఈ సినిమా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

'దేవరశాంటా' ఈ ఏడాది బహుమతి

మౌంటెయిన్స్ ఆఫ్ ఇండియా, బీచెస్ ఆఫ్ ఇండియా, కల్చర్ ట్రిప్ ఆఫ్ ఇండియా, డిసెర్ట్స్ ఇన్ ఇండియా.. ఇలా ఈ నాలుగు ఆప్షన్స్‌లో ఎక్కడికి టూర్‌కు వెళ్లాలన్నా.. విజయ్ దేవరకొండ పంపించేందుకు సిద్ధంగా ఉన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గత ఐదేళ్లుగా 'దేవరశాంటా' పేరుతో విజయదేవరకొండ అభిమానులకు సర్‌ప్రైజ్ బహుమతులు ఇస్తున్నారు. ఈ ఏడాది కానుకగా 100 మంది అభిమానులను ఫ్రీ హాలీడే టూర్‌కు పంపించబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. యాష్ ట్యాగ్ పేరుతో తనకు వచ్చిన రిక్వెస్టుల నుంచి వందమంది అభిమానులను ఎంపికచేసి పూర్తి ఖర్చులు తానే భరించి వెకేషన్ పంపించబోతున్నారు. ఇప్పటిదాకా ప్రపంచంలో ఏ హీరో తన అభిమానులను ఇలా ఫ్రీ హాలీడే ట్రిప్‌కు పంపించలేదు. సెలవుల్లో ఏదైనా టూర్‌కు వెళ్లాలనుకుని ఖర్చులకు సందేహించే అభిమానులు ఈ ఆలోచనను ప్రశంసిస్తున్నారు. ట్విట్టర్ వేదికగా అభినందిస్తూ విజయ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

'అన్ స్టాపబుల్' టీజర్

డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో 'అన్ స్టాపబుల్' చిత్రం తెరకెక్కుతోంది. 'అన్ లిమిటెడ్ ఫన్' అనేది ఉపశీర్షిక. బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో నక్షత్ర, అక్సాఖాన్ హీరోయిన్లు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హైదరాబాద్, నిజామాబాద్, గోవాలో చిత్రీకరణ జరుపుకున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌తో విడుదలకు ముస్తాబవుతోంది. తాజా సమాచారం ప్రకారం సోమవారం నాగార్జున ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసి టీమ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ వాయిస్ ఓవర్‌తో ఈ టీజర్ ప్రారంభమైంది.

34కు చేరిన అమెరికా మంచుతుపాను మృతులు

వాషింగ్టన్ : అమెరికాలో మంచు తుపాను విజృంభిస్తోంది. మంచు తుపాన్ ధాటికి ఇప్పటి వరకూ 34 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అనేక ప్రాంతాల్లో ఇళ్లు మంచులో కూరుకుపోయి ఉండటంతో ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో 60 శాతం మంది ప్రజలు మంచుతుపాను ప్రభావంలో చిక్కుకుని వున్నారని అంచనా. రోడ్లన్నీ మంచుతో నిండిపోయి ఉండటంతో రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. దట్టమైన పొగ మంచు కారణంగా అనేక విమాన సర్వీసుల్ని కూడా రద్దు చేశారు.

పేద ప్రజల విశ్వాసాన్ని పొందాలి

ఘనంగా సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో: ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీలు, సిద్ధాంతాలు సజీవంగా ఉన్నాయని భావజాల రంగంలో పెద్ద ఎత్తున కృషి చేసి పేద ప్రజల విశ్వాసాలను పొందాలని కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఈడ్పుగంటి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం విజయవాడలోని దాసరి భవన్‌లో సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపన ఒక చారిత్రక ఘట్టమని అన్నారు. అక్టోబరు విప్లవం స్ఫూర్తితో దేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవకర పార్టీ స్థాపించాలని భావించారని తెలిపారు. దేశంలో 1922 నుంచి కమ్యూనిస్టు ఉద్యమ భావజాలం ఉందన్నారు. రాష్ట్రంలో చండ్ర రాజేశ్వరరావు నాయకత్వంలో మంగళాపురం, మునగాల భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయన్నారు. తెలంగాణ విముక్తి కోసం జరిగిన ఉద్యమంలో నాలుగువేల మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. కృష్ణాజిల్లాలో రెండు వేల మంది, విజయవాడ నగరంలో 200 మంది అమరులయ్యారని తెలిపారు. ఆటుపోట్ల నుంచి గుణపాఠాలు నేర్చుకొని ప్రజలను ఉద్యమాలవైపు తీసుకొచ్చి పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సీనియర్ నాయకులు వై చెంచయ్య, దోనేపూడి శంకర్, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహిళల బాక్సింగ్ ఛాంప్ నిఖత్

- **ఫైనల్లో అనామికపై 4-1తో విజయం**

భోపాల్: మహిళా స్టార్ బాక్సర్, హైదరా బాద్‌కు చెందిన నిఖత్ జరీన్ జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరుగుతున్న 6వ ఎలైట్ జాతీయ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో 50కిలోల విభాగంలో టైటిల్ సొంతం చేసుకుంది. సోమవారం జరిగిన ఫైనల్ రైల్వేస్‌కు చెందిన జరీన్ అనామికపై 4-1 తేడాతో ఘనవిజయం సాధించింది. అంతకుముందు సెమీ ఫైనల్స్‌లోనూ శివిందర్ కౌర్‌ను 5-0 తేడాతో చిత్తుగా ఓడించిన నిఖత్.. ఫైనల్స్‌లో ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా పంచ్‌లను ఝుళిపించింది. దీంతో.. అనామిక ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. ఆమె ఒక బౌట్‌ను గెలిచినా, చివరికి నిఖత్ చేతిలో ఓటమి తప్పలేదు. మొత్తం ఐదు రౌండ్లు జరగ్గా.. కేవలం చివరి రౌండ్‌లో మాత్రమే నిఖత్ కంటే అనామిక ఎక్కువ పాయింట్లు దక్కించుకోగలిగింది. మిగిలిన రౌండ్లలో నిఖద్‌దే పైచేయి. దీంతో 4-1 తేడాతో నిఖత్ విజయం సాధించి, జాతీయ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం కైవసం చేసుకుంది. ఈ ఏడాది ఆరంభంలో స్ట్రాంజా మెమోరియల్ టోర్నమెంట్‌లో పసిడి గెలిచిన నిఖత్.. ఆ తర్వాత ప్రపంచ చాంపియన్ షిప్ గెలిచి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే! కామన్వెల్త్ గేమ్స్ 2022లోనూ సత్తా చాటుకొని, టైటిల్ నెగ్గింది. 75కిలోల విభాగంలో లౌలీనా బోర్గోహైన్(రైల్వేస్) కూడా స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.

లంకతో సిరీస్ రోహిత్, రాహుల్ దూరం

ముంబయి: శ్రీలంకతో స్వదేశంలో 2023 జనవరిలో జరిగే వైట్‌బాల్ సిరీస్‌కు కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు ఓపెనర్ కేఎల్ రాహుల్ దూరం కానున్నాడు. బంగ్లాతో సిరీస్ సందర్భంగా గాయపడిన కెప్టెన్ రోహిత్ శర్మ ఇంకా కోలుకోకపోవడంతో లంకతో సిరీస్‌కు దూరంగా ఉండడం ఖాయమని బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. ఇక కేఎల్ రాహుల్ వివాహం కారణంగా ఈ సిరీస్‌కు దూరంగా ఉండనున్నట్లు ఆ అధికారి తెలిపారు. రోహిత్, రాహుల్ గైర్హాజరీలో భారత టి20 జట్టుకు హార్దిక్ పాండ్యా, వన్డేలకు శిఖర్ ధావన్ సారథ్యం వహించే అవకాశముంది. ఆ రెండు బెర్త్‌ల కోసం యువ క్రికెటర్లు రేసులో నిలువగా.. అందరికంటే ముందువరుసలో సంజూ శాంసన్ నిలిచా డు. తుది జట్టులో మాత్రం స్థానం దక్కిం చుకోలేకపోవడాన్ని ఇప్పటికే చాలాసార్లు అభిమానులు చూసి వుంటారు."సంజూ శాంసన్‌ను శ్రీలంక, న్యూజిలాండ్ సిరీస్‌లకు తీసుకొంటారని ఆశిస్తున్నా. టీ20లు, వన్డేల్లో నిలకడగా రాణించే అతడికి చోటు దక్కుతుందని అనుకొం టున్నా" అని జాఫర్ ట్వీట్ చేశాడు. 2022లో పది వన్డేలు ఆడిన సంజూ 71 సగటుతో 284 పరుగులు సాధించా డు. ఇందులో మూడు అర్ధశత కాలు ఉన్నాయి. అలాగే ఆరు టీ20ల్లో 44.75 సగటుతో 179 పరుగులు చేశాడు. స్ట్రైక్‌రేట్ 158.40. వికెట్ కీపర్, బ్యాటర్ అయిన సంజూ శాంసన్‌కు జట్టులో స్థానం కోసం రిషభ్ పంత్‌నుంచే తీవ్ర పోటీ ఉంది. దీంతో సెలెక్షన్ కమిటీ సంజు పేరును పరిగణన లోకి తీసుకుంటుందో లేదో తెలి యాలంటే మంగళవారం వేచి చూడా ల్సిందే. మంగళవారమే జట్టును ప్రకటిం చే అవకాశం ఉంది. ఇరుజట్ల మధ్య జనవరి మూడు టి20 సిరీస్, 10నుంచి వన్డేలు సిరీస్‌లు జరగనున్నాయి.

ఆసీస్‌తో సిరీస్ గెలిస్తే...

బంగ్లాదేశ్‌పై రెండు టెస్టుల సిరీస్‌ను 2-0 క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరాలంటే స్వదేశంలో ఆసీస్‌తో సిరీస్‌ను నెగ్గాల్సిందే. ఈ ఏడాది 14 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా ఎనిమిది విజయాలు, నాలుగు ఓటములతో 99 పాయింట్లతో 58.93 విజయ శాతంతో రెండో స్థానంలో ఉంది. ఇక ఆస్ట్రేలియా 13 మ్యాచ్‌ల్లో తొమ్మిది విజయాలు, ఒక ఓటమితో 120 పాయింట్లు టాప్‌లో కొనసాగుతోంది.

షెడ్యూల్..

టి20 సిరీస్..

జనవరి 3 : తొలి టి20(ముంబయి)
జనవరి 5 : రెండో టి20(పూణె)
జనవరి 7 : మూడో టి20(రాజ్‌కోట్)

వన్డే సిరీస్..

జనవరి 10: తొలి వన్డే(గౌహతి)
జనవరి 12: రెండో వన్డే(కోల్‌కతా)
జనవరి 15:మూడో వన్డే(తిరువనంతపురం)

బాక్సింగ్ డే టెస్ట్ గ్రీన్ దెబ్బకు దక్షిణాఫ్రికా విల విల

మెల్‌బోర్న్: రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామె రూన్ గ్రీన్ దెబ్బకు దక్షిణాఫ్రికా జట్టు 189 పరుగులకే కుప్ప కూలింది. బాక్సింగ్ టెస్ట్‌లో భాగం సోమవారం నుంచి దక్షిణాఫ్రికా-ఆస్ట్రేలియా జట్ల మధ్య రెండోటెస్ట్ ప్రారంభ మైంది. గ్రీన్(5/27), స్టార్క్(2/39) బౌలింగ్‌లో రాణించారు. ఇక దక్షిణాఫ్రికా జట్టులో జెన్సన్(59), వెర్రెయనె(52) అర్ధసెంచ రీలతో రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలి యా జట్టు తొలిరోజు ఆట ముసే సమయానికి వికెట్ నష్టపోయి 45పరు గులు చేసింది. ఖవాజా(1) నిరాశ పరిచినా.. వార్నర్(32), లబూషేన్(1) క్రీజ్‌లో ఉన్నారు.

బాబర్ అజేయ సెంచరీ పాకిస్తాన్ 315/5

కరాచీ: న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ అజమ్ (161నాటౌట్) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్‌తో సోమవారం నుంచి ప్రారంభమైన తొలిటెస్ట్ తొలిరోజు ఆట ముగిసే సమయానికి పాకిస్తాన్ జట్టు 5 వికెట్లు నష్టపోయి 317పరుగులు చేసింది. బాబర్‌కి తోడు వికెట్ కీపర్ సర్ఫరాజ్ అహ్మద్(86) బ్యాటింగ్‌లో రాణించారు. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ షఫీక్(7), ఇమామ్-ఉల్-హక్(24), మసూద్(3) ఘోరంగా విఫలమ య్యారు. అజాజ్ పటేల్, బ్రాస్‌వెల్‌కు రెండేసి, కెప్టెన్ టిమ్ సౌథీకి ఒక వికెట్ దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68